



వివరాలను వెల్లడిస్తున్న డిఎస్‌పి మహేష్

భార్యనే హత్య చేయించింది

- దళిత ఆమోస్ హత్య కేసులో వీడిన మిస్టరీ
- ముగ్గురు నిందితులు అరెస్టు - కర్నూలు డిఎస్‌పి కెవి.మహేష్ వెల్లడి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు నగరంలో ఇటీవల దళిత ఆమోస్ హత్య కేసు మరో మలుపు తిరిగింది. ఆమోస్ భార్య వేరొకరితో వివాహేతర సంబంధమే హత్యకు ప్రధాన కారణమని కర్నూలు డిఎస్‌పి కెవి.మహేష్ వెల్లడించారు. ఆమోస్ దళితుడు కావడం వల్ల భార్య తరపు వారు హత్య చేశారని తల్లిదండ్రులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో జరిగిన విచారణలో భార్యనే హత్య చేయడానికి కారకురాలని తేలింది.

బుధవారం నాలుగో పట్టణ సిఐ శంకరయ్యతో కలిసి డిఎస్‌పి మహేష్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డిఎస్‌పి తెలిపిన వివరాల మేరకు... గోనెగండ్ల మండలం ఆల్వాల గ్రామానికి చెందిన అమోస్(26) ఏడేళ్ల క్రితం అదే గ్రామానికి చెందిన కుమ్మరి అరుణను ప్రేమించి వివాహం చేసుకున్నాడు. గ్రామంలో అమ్మాయి తరపు బంధువుల నుంచి గొడవలు ఉండడంతో ఏడాది క్రితం కర్నూలు నగరంలోని ఉద్యోగనగర్‌లో ఒక ఇంటిని బాడిగకు తీసుకొని భార్యా పిల్లలతో జీవనం సాగిస్తున్నాడు. కర్నూలు సిటీ స్క్వేర్ మాల్‌లోని బజాజ్ ఎలక్ట్రానిక్స్ షోరూంలో సెక్యూరిటీ గార్డుగా ఆమోస్, అరుణ సిటీ స్క్వేర్ మాల్‌లోని జాకీబట్టల కంపెనీలో సేల్స్‌గర్ల్‌గా పనిచేస్తున్నారు. అరుణకు ఆమోస్ కంటే ముందుగానే విధులు పూర్తయ్యేవి. ఈ నేపథ్యంలో వారు నివాసముంటున్న ఇంటికి సమీపంలో ఉన్న ఆటో డ్రైవర్ సూర్య ప్రదీప్ అనే పరిచయస్తుని ఆటోను రవాణా కోసం మాట్లాడుకున్నారు. ఈ నేపథ్యంలో అరుణ సూర్య ప్రదీప్ మధ్య సన్నిహిత సంబంధం కాస్త వివాహేతర సంబంధానికి దారితీసింది. దీంతో భార్యాభర్తల మధ్య గొడవలు మొదలయ్యాయి. అరుణను ఆమోసుశారీరకంగా బాధించేవాడు. అరుణ ఆమోష్ వేధింపుల నుంచి బయటపడాలని తాను ఇష్టపడుతున్న సూర్య ప్రదీప్‌తో కలిసి జీవించాలని నిర్ణయించుకుంది. అందుకు భర్తను అడ్డు తొలగించుకోవాలని సూర్య ప్రదీప్ అతని స్నేహితుడు నేసె జీవన్‌కుమార్‌తో కలిసి హత్యకు పథకం వేసుకున్నారు. ఈనెల 22న సరదాగా పార్టీ చేసుకుందామని ఆమోష్‌ను సూర్యప్రదీప్ కుమార్, జీవన్ కుమార్ తమ బైకుపై ఎక్కించుకొని సవారితోట కాలని వద్ద ఉన్న హంద్రీనది సమీపానికి తీసుకెళ్లారు. అత్యధికంగా మద్యాన్ని తాగించి హత్య చేశారు. అనంతరం మృతదేహంపై పెట్రోల్ పోసి కాల్చి వేశారు.

అసలు నిందితుల గుట్టు విప్పిన సిసి కెమెరాలు

ఈ కేసు విషయంలో మొదట పోలీసులు సహజంగానే కులదురంహకార హత్య అన్న కోణంలో విచారించారు. మరింత లోతుగా విచారించడంతో మరో కొత్తకోణం బయటపడింది. సిసి కెమెరాలు అసలు నిందితుల గుట్టును విప్పాయి. ఘటన స్థలానికి సమీపంలో ఉన్న సిసి కెమెరాలు పరిశీలించగా ఘటన జరిగిన రోజు అటువైపుగా రెండు బైకులలో ఇద్దరు వ్యక్తులు వెళ్లిన దృశ్యాలు కనిపించాయి. వాటి వివరాలను సేకరించి బైకుల వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా అసలు నిజాలు బయటపడ్డాయి. ఈ విచారణలో నిందితులే ఆ హత్యను చేసినట్లుగా అంగీకరించారు. పోలీసులు నిందితులు హత్యకు వినియోగించిన ఇనుపరాడు, రాయి, మతుడి సెల్‌ఫోను, నిందితులు తాగి పారేసిన మాన్షన్ హౌస్‌ఫుల్‌బాటిల్, ఒక పల్సర్ మోటార్ సైకిల్, బజాజ్ ప్లాటినా మోటార్‌సైకిల్, ఇద్దరు ముద్దాయిల సెల్‌ఫోన్లు సాక్షదారులుగా సేకరించారు. అరుణను, ఇద్దరు నిందితులను ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని డిఎస్‌పి కెవి.మహేష్ తెలిపారు. ఈ సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ షాకీర్, కానిస్టేబుల్ కృష్ణ, ఆర్కే నాయక్ పాల్గొన్నారు.

కోతకు సన్నాహాలు...

- సాగుతున్న పింఛన్ల ఏరివేత - ఆందోళనలో లబ్ధిదారులు

ఈ ఫొటోలో కనిపిస్తున్న వృద్ధురాలి పేరు కురువ గోవిందమ్మ. ఆమెది నందవరం మండలం చిన్నకొత్తిలి గ్రామం. ఆమెకు నాగలదిన్నె గ్రామంలో మూడెకరాల ఆరుతడి పొలం ఉంది. ఎక్కడో ఉన్న ధర్మపురం గ్రామంలో ఆమెకు 29 సెంట్ల మెట్ట పొలం ఉందని చూపిస్తూ పింఛను రీవెరిఫికేషన్‌కు వచ్చింది. ఇలా జిల్లావ్యాప్తంగా వివిధ కారణాలతో చాలామంది లబ్ధిదారులకు నోటీసులు అందించి పింఛన్‌ను నిలిపివేశారు.



ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

'కులం చూడం.. మతం చూడం.. ప్రాంతాలను చూడం.. అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం..' అని ప్రగల్భాలు పలికిన వైసిపి ప్రభుత్వం ఇప్పుడు సంక్షేమ పథకాల లబ్ధిదారుల్లో కోత విధించేందుకు సన్నాహాలు చేపడుతోంది. పింఛన్ల లబ్ధిదారుల ఏరవేత ప్రక్రియను మొదలు పెట్టింది. ఉన్నఫలంగా నోటీసులు అందించి పింఛన్లను ఆపేయడంతో లబ్ధిదారుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది...

ఒకవైపు జనవరి నుంచి కొత్త పింఛన్లను అందిస్తున్నామని, ఆ కార్యక్రమాన్ని ఉత్సవంలా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మరోవైపు నిబంధనల పేరుతో పింఛన్ల లబ్ధిదారుల్లో కోత విధించేందుకు సన్నాహాలు ముమ్మరం చేసింది. కర్నూలు జిల్లావ్యాప్తంగా 9,210 మంది పింఛనుదారులకు నోటీసులు అందజేసి ఉన్నఫలంగా పింఛన్లను ఆపేసింది. పింఛన్లను ఎందుకు ఆపుతున్నామో నోటీసులో పేర్కొంది. అందులో ఎక్కువ సంఖ్యలో 300 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్‌ను వినియోగిస్తున్నందుకు పింఛను ఆపుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఒక మీటరు ఉన్న వారికి కూడా మూడు, నాలుగు మీటర్లు ఉన్నట్లు ఆ నోటీసుల్లో చూపారు. లబ్ధిదారుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇంట్లో కుటుంబ సభ్యుల్లో ఎవరో ఒకరికి ఆదాయ పన్ను ఉన్న కారణంగా పింఛను ఆపినట్లు రెండో ప్రధాన కారణంగా అధిక సంఖ్యలో నోటీసుల్లో కనబరిచారు. వివాహం చేసుకొని రేషన్ కార్డు నుంచి వేరు అయ్యేందుకు ప్రస్తుతం దరఖాస్తు చేసుకున్న వారి ఇంటిలోనూ పింఛను తొలగించారు. జిల్లా వ్యాప్తంగా నోటీసులు అందించిన వారందరినీ వార్డు సదుపాయాల కార్యదర్శి పరిశీలించి అర్హులైన వారి వివరాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంది. జిల్లావ్యాప్తంగా నోటీసు ఇచ్చిన 9,210 మందిలో 4,101 మంది లబ్ధిదారుల పరిశీలన పూర్తి చేసి అక్నాలెడ్జ్‌మెంట్లను అప్‌లోడ్ చేశారు. ఇప్పటివరకు 175 మందిని పింఛనుకు అర్హులుగా తేల్చారు. వేల సంఖ్యలో నోటీసులు ఇచ్చి వందల సంఖ్యలో అర్హులుగా తేల్చడంతో చాలామందికి పింఛన్లు ఎత్తి వేసే ప్రక్రియ సాగుతోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కర్నూలు కార్పొరేషన్ పరిధిలో అత్యధికంగా 3088 మంది పింఛనుదారులకు నోటీసులు అందించారు. వారిలో ఇప్పటివరకు కేవలం ఆరుగురిని అర్హులుగా తేల్చారు. ఎమ్మిగనూరు మున్సిపాలిటీ పరిధిలో 869 మందికి నోటీసులు ఇవ్వగా ఇప్పటివరకు 15 మందిని అర్హులుగా గుర్తించారు. మండలాల్లో అత్యధికంగా ఆలూరు మండలంలో 350 మందికి నోటీసులు ఇవ్వగా ఏడుగురిని మాత్రమే అర్హులుగా గుర్తించారు. చిప్పగిరి మండలంలో 173, దేవనకొండ మండలంలో 155, గూడూరు మున్సిపాలిటీలో 130, హాలహర్వి మండలంలో 103, హొళగుంద మండలంలో 196, మద్దికెర మండలంలో 92, పత్తికొండ మండలంలో 343, తుగ్గలి మండలంలో 125 మంది పింఛనుదారులకు నోటీసులు ఇవ్వగా ఇప్పటివరకు ఒక్కరిని కూడా అర్హులుగా నమోదు చేయలేదు. ఆస్పరి మండలంలో 120, సి.బెళగల్ మండలంలో 114, గోనెగండ్ల మండలంలో 143, మంత్రాలయం మండలంలో 133 మందికి నోటీసులు ఇవ్వగా ఒక్కొక్కరిని మాత్రమే అర్హులుగా గుర్తించారు. నోటీసులు ఇచ్చిన వారిలో ఇప్పటి వరకు కేవలం రెండు శాతం మందిని మాత్రమే అర్హులుగా గుర్తించడంతో మిగిలిన లబ్ధిదారుల్లో ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ప్రభుత్వం సంక్షేమ పథకాల లబ్ధిదారుల్లో కోత విధించేందుకు కుట్రలు సాగిస్తున్నట్లు పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



ట్రిపుల్ ఐటిలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

- కలెక్టర్ కోటేశ్వరరావు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

జగన్నాథ గట్టుపై ఉన్న ట్రిపుల్ ఐటి డిఎం విద్యా సంస్థకు సంబంధించి మౌలిక వసతుల కల్పనకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.కోటేశ్వరరావు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం జగన్నాథ గట్టుపై ఉన్న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ మీటింగ్ హాలులో ఆ విద్యా సంస్థకు సంబంధించి అవసరమైన ఇతర మౌలిక వసతుల ఏర్పాటుపై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. డైరెక్టర్ డివిఎల్ఎన్.సోమయాజులు మాట్లాడుతూ... తమ విద్యా సంస్థకు అవసరమైన భూమి, ప్రహరీ నిర్మాణం, నీటి సరఫరా, విద్యుత్, గార్బేజ్ కలెక్షన్ తదితర సమస్యల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... ట్రిపుల్ ఐటి డిఎంకు అదనంగా మరో 38 ఎకరాల భూమి కేటాయింపు చేసేందుకు ప్రభుత్వానికి అలియనేషన్ ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. విద్యాసంస్థ భవన సముదాయం చుట్టూ 4 కిలోమీటర్ల పొడవుతో చేపడుతున్న ప్రహరీ నిర్మాణం త్వరగా పూర్తి చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆర్అండ్‌బి డిఇ విజయ భారతిని ఆదేశించారు. ఎన్‌హెచ్-44 నుంచి ట్రిపుల్ ఐటిడిఎంకు ప్రస్తుతం ఉన్న సింగిల్ రోడ్డు పాడైపోయిందని, తద్వారా విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డబుల్ రోడ్డు వేయాలని డైరెక్టర్ కోరారు. అప్రోచ్ రోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయని, ఈ అంశంపై పంచాయతీ రాజ్ ఇంజినీర్లతో మాట్లాడి త్వరగా రోడ్డు నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. అనంతరం ట్రిపుల్ ఐటిడిఎం పరిపాలన భవనం ఎదురుగా ఉన్న సర్కిల్ వద్ద రోడ్డు పక్కన కలెక్టర్, డైరెక్టర్ మొక్కలు నాటారు. జెసి ఎస్.రామ్ సుందర్ రెడ్డి, కర్నూలు నగర పాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, రిజిస్ట్రార్ కె.గురుమూర్తి, కర్నూలు ఆర్‌డిఒ హరి ప్రసాద్, ట్రిపుల్ ఐటి డిఎం ఆర్కిటెక్ట్ విజయానంద్ పాల్గొన్నారు.



ట్రిపుల్ ఐటి డిఎం సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కోటేశ్వరరావు

ఎయిర్‌పోర్టులో మరింత పటిష్ట భద్రత

కర్నూలు విమానాశ్రయంలో అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై మాక్ డ్రిల్ నిర్వహణను విమానాశ్రయ అధికారులతో కలిసి కలెక్టర్ పి.కోటేశ్వర రావు పర్యవేక్షించారు. ఓర్వకల్లు విమానాశ్రయం పరిపాలన విభాగంలో కలెక్టర్ అధ్యక్షతన అత్యవసర భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ పి.కోటేశ్వర రావు మాట్లాడుతూ... విమానాశ్రయంలో భద్రత ప్రమాణాల్లో భాగంగా మాక్ డ్రిల్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ మాక్ డ్రిల్స్ సంవత్సరానికోసారి ఐసోలేషన్ బేలో యాంటీ హైజాకింగ్ మాక్ డ్రిల్ ఎస్‌పిఎఫ్ వి.కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారని చెప్పారు. సదరు మాక్ డ్రిల్‌ను కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి యాంటీ హైజాకింగ్ కంట్రోల్ రూమ్ నుంచి వర్చువల్ విధానం ద్వారా భద్రత సిబ్బంది పాటిస్తున్న ప్రమాణాలను పర్యవేక్షించారు. అనంతరం విమానాశ్రయానికి పటిష్ట భద్రత ఉండేలా చూడాలన్నారు. ఎయిర్ ఫీల్డ్ ఎన్విరాన్‌మెంట్‌లో భాగంగా బర్డ్ యాక్టివిటీ చర్యలు తీసుకోవాలన్నారు. విమానాశ్రయ సమీప గ్రామాల్లోని ప్రజలు జంతు కళేబరాలతో పాటు మాంస దుకాణ నిర్వాహకులు కూడా విమానాశ్రయ పరిసరాల్లో ఎలాంటి మాంస వ్యర్థాలను పడేయకూడదని తెలిపారు. వాటి వల్ల పక్షుల సంచారం పెరుగుతుందని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీప గ్రామస్తులకు అవగాహన కల్పించాలని డిపిఒ నాగరాజు నాయుడుకు సూచించారు. విమానాశ్రయ డైరెక్టర్ విద్యాసాగర్, అడిషనల్ ఎస్పీ నాగబాబు, ఆర్‌టిఒ రమేష్, ఆర్‌డిఒ హరిప్రసాద్, ఓర్వకల్లు తహశీల్దార్ శివప్రసాద్ రెడ్డి, ఎంపిడిఒ శివ నాగ ప్రసాద్ పాల్గొన్నారు.



ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ శంకర్‌శర్మ, నరసింహా, చంద్రయ్య

ప్రజాశక్తి 2023 క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ప్రజాశక్తి 2023 న్యూ ఇయర్ క్యాలెండర్‌ను శ్రీ సాయి గురు దత్త క్లినిక్ ప్రముఖ గ్యాస్ట్రో ఎన్ట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ బుధవారం ప్రజాశక్తి సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాశక్తి వాస్తవాలకు ప్రతిరూపంగా ప్రజలకు అండగా నిలుస్తున్న పత్రిక అన్నారు. ప్రజాశక్తి దినదినాభివృద్ధి చెందాలని కాంక్షించారు. కార్యక్రమంలో ప్రజాశక్తి మేనేజర్ టి.నరసింహ, జిల్లా డెస్క్ న్యూస్ ఇన్చార్జి పానుగంటి చంద్రయ్య , ఎడివిటీ కర్నూలు జిల్లా, డివిజన్ ఇన్చార్జిలు రాజు, ఎలాగువేరా విలేకరి మునిస్వామి సిబ్బంది హరికృష్ణ, నవీన్ పాల్గొన్నారు.

విద్యకు ప్రభుత్వం పెద్దపీట: ఎమ్మెల్యే జె.సుధాకర్

ప్రజాశక్తి -కర్నూలు క్రైమ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కోడుమూరు ఎమ్మెల్యే చెరదొడ్డి సుధాకర్ అన్నారు. కర్నూలు మండలం, పంచలింగాల కస్తూర్బా గాంధీ పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాల 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా పేద విద్యార్థుల విద్యాభ్యున్నతి కోసం అధిక నిధులను ఖర్చు చేసిన ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్మోహన్ రెడ్డి నిలుస్తారన్నారు. విద్య ప్రాధాన్యతను ఎమ్మెల్యే వివరించారు. విద్య వల్ల ఆర్థిక స్తోమత పెరగడం మాత్రమే కాకుండా గౌరవం, సంబంధాలు వికసిస్తాయన్నారు. తను పాఠశాల రోజుల్లో సొంత గ్రామం నుంచి లద్దగిరికి నడిచి వెళ్లి చదువుకున్న జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అంతకుముందు ఎమ్మెల్యే సుధాకర్‌కు విద్యార్థులు, ఉపాధ్యా యులు ఘనస్వాగతం పలికారు. ఎంఇఒ కె.వినోద్ కుమార్, ప్రిన్సిపల్ స్వప్నరెడ్డి, ఎంపిపి ఎంపిపి వాసు వెంకటేశ్వరమ్మ, వైస్ ఎంపిపి నెహమ్యా, జడ్‌పిటిసి ప్రసన్నకుమార్, కర్నూలు వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, ఉల్చాల సర్పంచి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్



ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న హాఫీజ్‌ఖాన్, డిఇఒరంగారెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ హాఫీజ్ ఖాన్ అన్నారు. నగరంలోని ప్రభుత్వ మోడల్ హై స్కూల్ లో 8వ తరగతి 216 విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌లను బుధవారం ఆయన పంపిణీ చేశారు. హాఫిజ్‌ఖాన్ మాట్లాడుతూ దేశచరిత్రలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా నిరుపేద విద్యార్థులకు ట్యాబ్‌లు ఇవ్వడం గర్వకారణమని అన్నారు. సమాజంలోని పేదరిక నిర్మూలన విద్యతోనే సాధ్యమని నమ్మిన నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. అందుకే విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ పలు పథకాలను విద్యార్థుల కోసం అమలు చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రంగారెడ్డి, స్కూల్ ఇంచార్జి హెచ్ఎం. ఇనయతుల్లా, ఎస్ఎంసి చైర్మన్ వరప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలి: డిఇఒ

కర్నూలు హాస్పిటల్: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ట్యాబ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి రంగారెడ్డి అన్నారు. బుధవారం పర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బైజుస్ ట్యాబ్స్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి.రంగారెడ్డి పంపిణీ చేశారు. ఎంఇఒ శ్రీనివాసులు, పాఠశాల హెచ్ఎం వై.నారాయణ, నాగలాపురం ఎస్ఐ. సోమల నాయక్ హాజరయ్యారు. సర్పంచి హనుమక్క, విద్యా కమిటీ చైర్మన్ ఏసు ఎంపిటిసి మేకల శేషన్న ఉపాధ్యాయుడు విద్యార్థులు పాల్గొన్నారు.



ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న డిఇఒ రంగారెడ్డి

వ్యవసాయ పద్ధతులు పాటించాలి : ఎఒ

ప్రజాశక్తి-సి బెళగల్

దిగుబడులు పెరగాలంటే వ్యవసాయ అధికారుల సూచన మేరకు సస్యరక్షణ చర్యలు , పద్ధతులను పాటించాలని అగ్రికల్చర్ ఎఒ మల్లేష్ సూచించారు. బుధవారం ఎఒ మల్లేష్ కుమార్ కొత్తకోట, కొండాపురం గ్రామాల్లో మొక్కజొన్న పంటలను పరిశీలించి సస్యరక్షణ పద్ధతులను పాటించాలన్నారు. అదేవిధంగా కొత్తకోటలో తహసీల్దార్ శివశంకర్ నాయక్ భూసర్వేను తనిఖీ చేశారు. సమస్యలున్నచో ఆ భూమిలోని రైతులందరు భూసర్వేలో పాల్గొని సామరస్యంగా పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు. ఎపిఒ లక్ష్మన్న సమక్షంలో ఎపిడి అలీపిరా సమీక్షించి వలసలను అరికట్టేందుకు, ఉపాధి పనులను మొదలెట్టాలని సిబ్బందితో అన్నారు. పనులకు గుర్తించి అందరికీ పనులు కల్పించాలన్నారు.

ఎండియు వాహనాల్లో చక్కెర కందిపప్పు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగమైన ఎండియు వాహనాల్లో చక్కర కందిపప్పు అందుబాటులో ఉంచడం జరిగిందని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజా రఘువీర్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రేషన్ కార్డుదారులందరూ వీటిని తీసుకోవాలన్నారు.

ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన బిజెపి



కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తున్న సుధాకర్‌బాబు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోయిందని డిసిసి అధ్యక్షుడు సుధాకర్ బాబు పేర్కొన్నారు. బుధవారం కర్నూలు డిసిసి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యాలయం ఎదుట డిసిసి అధ్యక్షుడు సుధాకర్ బాబు ఆ పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ప్రత్యేక ప్యాకేజీ తీసుకురావడంలో జగన్ విఫల మయ్యారన్నారు. బిజెపి కూడా ఇచ్చిన మాట నిలుపు కోలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించాయన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు దామోదరం రాధాకృష్ణ , బి.బతుకన్న , పోతుల శేఖర్, ఖాజా హుస్సేన్ , ఎస్ ప్రమీల, కె. వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

కర్నూలు హాస్పిటల్ : కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పాణ్యం నియోజకవర్గం కల్లూరు అర్బన్ నంద్యాల చెక్‌పోస్టు దామోదరం సంజీవయ్య భవన్ దగ్గర ఘనంగా నిర్వహించారు. పార్టీ నంద్యాల అధ్యక్షులు జె.లక్ష్మీ నరసింహ యాదవ్ జెండాను ఎగురవేశారు. కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కటింగ్ చేసి అందరికీ అభినందనలు తెలిపారు. లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తేవడంతో కాంగ్రెస్ కీలకపాత్ర పోషించిన దేశ భక్తుల, త్యాగధనుల పార్టీ అని అన్నారు.

మాట్లాడుతున్న లక్ష్మీనరసింహాయాదవ్





సమావేశంలో మాట్లాడుతున్న ఐద్వా కార్యదర్శి ఎన్.అలివేలు

అర్హుల రేషన్ కార్డులు, పెన్షన్లు తొలగిస్తే ఉద్యమం : ఐద్వా

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

అర్హులకు రేషన్‌కార్డులను, పెన్షన్లను తొలిగిస్తే ఉద్యమం తప్పదని ఐద్వా జిల్లా కార్యదర్శి ఎన్.అలివేలు హెచ్చరించారు. కర్నూలు నగరంలోని 23వ వార్డు శ్రీరామనగర్‌లో నాగలకట్ట దగ్గర మహిళా సంఘం వార్డు కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి వార్డు అధ్యక్షులు బి.జానకి అధ్యక్షత వహించారు.ఎన్.అలివేలు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక మాట తప్పిందన్నారు. పేదప్రజలకు వస్తున్న వృద్ధాప్య, వితంతు, ఒంటరిమహిళ, వికలాంగుల పెన్షన్లను, రేషన్ కార్డులను వివిధ రకాల పొంతనలేని సాకులను చూపుతూ నోటీసులివ్వడం సరికాదన్నారు. పెన్షన్ వస్తుంది కాబట్టే ముసలి వాళ్లు నేడు రెండు మెతుకులు అన్నం తినగలుగుతున్నారన్నారు. రేషన్ కార్డులు పోతే అన్ని పథకాలు కూడా ఆగిపోతాయన్నారు. ఇది చాలా దుర్మార్గం దీన్ని ఐద్వా సంఘంగా తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. మహిళలు అన్ని రంగాలలో ఎదగాలని, ప్రతి పనిలో మహిళ ముందడుగు వేస్తూవిద్యా, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో కూడా ముందుకు సాగుతున్నారన్నారు. వార్డు కార్యదర్శి కె.నాగజ్యోతి, నగర నాయకులుఆర్.నళిని, వార్డు ఉపాధ్యక్షుడు ఎన్.నాగలక్ష్మి, జి.చిట్టెమ్మ, వై.లక్ష్మీదేవి, కె.రామేశ్వరి, రత్నమ్మ, ఎం.జయమ్మ, టి.కృష్ణవేణి, ఎస్. సుజాత, కె.స్వరూప, వై.లక్ష్మీదేవి పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న ఎంఇఒ వినోద్‌కుమార్

కెజిబివిని తనిఖీ చేసిన ఎంఇఒ

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్: కర్నూలు రూరల్ మండలం, పంచలింగాల గ్రామంలోని కెజిబివి పాఠశాలను కర్నూలు మండల ఎంఇఒ కె.వినోద్ కుమార్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు ఉత్తమ బోధన అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ స్వప్న రెడ్డి తోపాటు పలువురు ఉపాధ్యాయులను ఆదేశించారు. ఆయన వెంట సిఆర్‌పిలు సుంకన్న, రమేష్ కుమార్ ఉన్నారు.

రూ.98.57 కోట్లతో మున్సిపల్ బడ్జెట్

- మున్సిపల్ ఛైర్మన్ శాంత, కమిషనర్ రఘునాథ్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని


మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ శాంత

ఆదోని మున్సిపల్ అంచనా బడ్జెట్ వచ్చే ఆర్థిక సంవత్సరానికి గాను మొత్తం రాబడి ప్రారంభ నెలలతో కలిపి రూ.98.57 కోట్లతో రూపొందించినట్లు మున్సిపల్ ఛైర్మన్ శాంత, కమిషనర్ రఘునాథ్ రెడ్డి ప్రకటించారు. బుధవారం కౌన్సిల్ బడ్జెట్ సమావేశం ఛైర్మన్ బోయ శాంత అధ్యక్షతన జరిగింది. కమిషనర్ రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ మేనేజర్ భాస్కర్ రెడ్డి సమావేశంలో బడ్జెట్‌ను ప్రతిపాదించారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.49.11 కోట్ల రాబడి వస్తుందని, అలాగే రూ.45.88 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా బడ్జెట్ వేసినట్లు తెలిపారు. మొత్తం రాబడి ప్రారంభ నిల్వలతో కలిపి రూ.85.17 కోట్లుగా రూపొందించామన్నారు. అలాగే 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌లో రూ.39.24 కోట్లు ప్రారంభ నిల్వగా తీసుకుని ఈ 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.59.29 కోట్లు రాబడి వస్తుందని చెప్పారు. అలాగే రూ.57.70 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు. మొత్తం రాబడి ప్రారంభ నిల్వ కలుపుకుని రూ.98.57 కోట్లుగా బడ్జెట్ రూపొందించామని వివరించారు. ఈ మొత్తం నుంచి ఖర్చు రూ.57.70 కోట్లు తీసివేయగా రూ.40.87 కోట్లు ముగింపు నిల్వగా అంచనా వేసినట్లు తెలిపారు. అలాగే బడ్జెట్ అంచనాలు, సవరించిన బడ్జెట్ అంచనాలను, ఖర్చులను, రాబడిని పూర్తిస్థాయిలో వివరించారు. ఈ బడ్జెట్‌ను ఆమోదిస్తున్నట్లు కౌన్సిలర్లు ప్రకటించారు.

సమస్యల పరిష్కార దిశగా వైసిపి

- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం


పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రతి గడపలో గల సమస్యల పరిష్కార దిశగా వైసిపి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో వైసిపి యువనేత వై.ప్రదీప్ రెడ్డితో కలిసి 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు, యువ నేతకు గ్రామ నాయకులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. సచివాలయం-1 పరిధిలో గల పాత ఊరులో ప్రతి గడపకూ వెళ్లి లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల బుక్ లెట్‌ను అందజేశారు. పథకాల వివరాలను చదివి వినిపిస్తూ అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కాలనీల్లో పర్యటిస్తున్న సమయంలో వారిరువురిని స్థానిక నేతలు శాలువా, గజమాల వేసి సన్మానించారు. మరో చోట కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పథకాల అమలు తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి, ఎస్ఐ కిరణ్ బాబు, జడ్పిటిసి మజ్జిగ గోవిందమ్మ, మాజీ వైస్ ఎంపిపి వెంకోబా, నాయకులు కోసిగి హనుమంతు, రోగప్ప, బొజ్జప్ప, రవి రెడ్డి, రాము, నరసింహులు, ఆర్‌కె.ఈరన్న, డీలర్ నాగేష్, డీలర్ బొజ్జప్ప, పెద్దయ్య, మజ్జిగ శ్రీనివాసులు, కోసిగి నారాయణ, నేమలికల్లు ఉరుకుందు, మజ్జిగ భీమా, వర ప్రసాద్, దుబ్బన్న, శంకరప్ప, రాజు, పోలి నరసప్ప పాల్గొన్నారు.

పకడ్బందీగా సమగ్ర భూ సర్వే

- ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

ప్రజాశక్తి - హోళగుంద


మాట్లాడుతున్న ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

సమగ్ర భూ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ రెవెన్యూ అధికారులకు సూచించారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సమగ్ర భూసర్వేపై రెవెన్యూ అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎక్కడా తేడా రాకుండా సమగ్ర భూ సర్వే జరగాలని, సమగ్ర భూ సర్వే ద్వారా రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. ఏ గ్రామంలో భూసర్వే జరుగుతుందో ఆ గ్రామ రైతులు భూముల హద్దులను చూసుకోవచ్చని చెప్పారు. ఎక్కడా తప్పు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంతకుముందు మండలంలోని నెరణికి, నెరణికి తండా, కొత్తపేట కొండ గుహల్లో వెలిసిన శ్రీమాళ మల్లేశ్వర దేవరగట్టు ప్రాంతాన్ని టూరిజం శాఖ ద్వారా అభివృద్ధి పనులు చేపట్టేందుకు పరిశీలించారు. భవిష్యత్తులో దేవరగట్టును పర్యాటక ప్రాంతంగా చూడవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. మూతపడిన ఎస్సీ హాస్టల్‌ను తెరవాలని, హాస్టల్ లేకపోవడంతో చాలామంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఎఐఎస్ఎఫ్ నాయకులు శ్రీరంగ, సతీష్‌లు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. తహశీల్దార్ హుస్సేన్ సాబ్, డిప్యూటీ తహశీల్దార్ దీప, ప్రవీణ్, ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్, సర్వేయర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

మర్యాద ఇవ్వకపోతే ఎలా..?

- సమావేశంలో అధికారులతో కౌన్సిలర్ల వాగ్వాదం

ప్రజాశక్తి - ఆదోని

ప్రజా సమస్యల పరిష్కార వేదికగా భావిస్తున్న కౌన్సిల్‌లోనే కౌన్సిలర్లకు అధికారులు, ఉద్యోగులు కనీస మర్యాద కూడా ఇవ్వకపోతే ఎలా అని కౌన్సిలర్లు మండిపడ్డారు. 35వ వార్డు కౌన్సిలర్ లలితమ్మ, సీనియర్ కౌన్సిలర్ బాలాజీ అధికారులతో వాగ్వాదానికి దిగారు. బుధవారం మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం ఛైర్మన్ బోయ శాంత అధ్యక్షతన జరిగింది. కనీసం తనకు అజెండా కాపీ కూడా ఇవ్వలేదని, చివరకు హాజరు పుస్తకంలో కూడా తన పేరు రాయలేదని, ఇంత అమర్యాద చేస్తే ఎలా అని 35వ వార్డు కౌన్సిలర్ లలితమ్మ సంబంధిత ఉద్యోగి చంద్రను నిలదీసి కౌన్సిల్ సమావేశంలోనే ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ అని కూడా గుర్తు లేకుండా సంతకాలు చేసే పుస్తకంలో కూడా పేరు రాయకపోవడం విచారకరమని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సమావేశానికి తమకు ఇచ్చిన అజెండా కాపీలో కొన్ని పేజీలు లేవని, తామెలా చూసుకోవాలని సీనియర్ కౌన్సిలర్ బాలాజీ ఆందోళన వ్యక్తం చేశారు. అసలు మున్సిపల్ కౌన్సిల్‌కు తెలియకుండానే మున్సిపల్ దుకాణం ఆప్కో వారి నుంచి ఇతరులకు కేటాయించి మళ్లీ ఆ దుకాణాలపై ఉన్న అడ్వాన్స్‌ను వాపసు ఇవ్వడానికి మాత్రం కౌన్సిల్ అనుమతి కోరడం ఏమిటని బాలాజీ ప్రశ్నించారు. పత్రిక ప్రకటన ఇవ్వకుండానే, ఎవరికీ తెలుపకుండానే అధికారులు లోలోపలే పని ముగించుకుని కౌన్సిల్ ముందు ఉంచడం ఏమిటని ప్రశ్నించారు. దీనికి మున్సిపల్ ఆర్ఓ అస్లాం సరైన సమాధానం ఇవ్వకుండా నీళ్లు నమిలారు. సమావేశంలో ఉన్న మరో కౌన్సిలర్ లక్ష్మీదేవి కలుగజేసుకుని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆప్కో సంస్థకు కేటాయించిన దుకాణాన్ని ఇతరులకు ఇచ్చినట్లు, ఇందులో మరేమీ లేదని ఆమె అధికారుల తరఫున పూర్తిస్థాయిలో వివరణ ఇవ్వడంతో సమావేశంలో అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అధికారులకు తెలియకుండా సాటి కౌన్సిలర్ సమాధానం ఇవ్వడమేమిటిని అక్కడ ఉన్న ఇతర కౌన్సిలర్లు, అధికారులు చర్చించుకున్నారు. తీర్మానాన్ని వాయిదా వేయాలని వైస్ ఛైర్మన్ నరసింహులు కోరడంతో వాయిదా వేస్తున్నట్లు కమిషనర్ రఘునాథ్ రెడ్డి ప్రకటించారు. మరో తీర్మానాన్ని కూడా వాయిదా వేశారు. వైస్ ఛైర్మన్ ఎంజి.గౌస్, అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, మున్సిపల్ అధికారులు నాగభూషణం రెడ్డి, హరినాథ్, శ్రీనివాసులు, కౌన్సిలర్లు రఘునాథ్ రెడ్డి, సందీప్ రెడ్డి, పార్వతి, చలపతి, రాజేశ్వర్ రెడ్డి, శాంతి, లోకేశ్వరి, ఫయాజ్, మేనేజర్ భాస్కర్ రెడ్డి, చిన్న, సురేష్, వసీం, అశోక్ ఉన్నారు.


అధికారులతో వాగ్వాదానికి దిగిన కౌన్సిలర్లు

రూ.55 లక్షలతో బ్రిడ్జికి భూమి పూజ

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్ల మండలం అయ్యకొండ, ఎమ్మిగనూరు మండలం కడిమెట్ల గ్రామాల మధ్య రూ.55 లక్షలతో బ్రిడ్జి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి భూమి పూజ చేశారు. ముఖ్యమంత్రి అభివృద్ధి నిధులు (సిఎండిఎఫ్) నుంచి రూ.55 లక్షలతో మండలంలోని అయ్యకొండ, ఎమ్మిగనూరు మండలం కడిమెట్ల గ్రామాల మధ్య తుంగభద్ర దిగువ కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి పనులను బుధవారం ప్రారంభించారు. రెండు గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణానికి సంబంధించిన మట్టి పనులు పూర్తయ్యాయి. తుంగభద్ర దిగువ కాలువ ఇఇ శైలేశ్వర్, డిఇ లక్ష్మణ్ కుమార్, ఎఇలు మణికంఠ, ఆంజనేయులు, ఎమ్మిగనూరు ఎంపిపి కేశన్న, వైసిపి గోనెగండ్ల నాయకులు తిరుమలరెడ్డి, టి.బందే నవాజ్, మహేశ్వర రెడ్డి, తోలు రాముడు పాల్గొన్నారు.


భూమి పూజకు హాజరైన ఎమ్మెల్యే, అధికారులు

అందుబాటులోకి ఆస్పత్రి సేవలు

ఆదోని : పేదలకు వైద్య సేవలు అందుబాటులో తెస్తున్నామని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని రాయనగర్, పాత ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలో నిర్మించిన అర్బన్ ఆస్పత్రులను గురువారం ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ప్రారంభిస్తారని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి చెప్పారు. బుధవారం ఆయన ఆస్పత్రులను సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. ఇప్పటికే వైద్యులు, నర్సులు తాత్కాలిక భవనాల్లో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆస్పత్రుల్లో పూర్తి సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఇంజినీర్ నాగభూషణ్ రెడ్డి, వైసిపి నాయకులు చంద్రకాంత్ రెడ్డి, రామలింగేశ్వర యాదవ్, కాంట్రాక్టర్ జైపాల్ ఉన్నారు.

బాబుతోనే ఉద్యోగావకాశాలు : టిడిపి

ఆస్పరి : నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు రావాలంటే చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని టిడిపి యువ నాయకులు సతీష్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక గాంధీ పార్కులో తెలుగు యువత మండల అధ్యక్షులు రాఘవేంద్ర ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్‌మోహన్ రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. మూడున్నర ఏళ్లు పూర్తయినా హామీని నెరవేర్చడంలో విఫలం చెందారని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ ఊసే లేదన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, పరిశ్రమలు, పెట్టుబడులు రావాలన్నా టిడిపి అధికారంలోకి రావాలని తెలిపారు. తెలుగు యువత మండల ఉపాధ్యక్షులు మారేష్, తెలుగు యువత నాయకులు హంపయ్య, శేఖర్, షారుక్, ఓబులేసు పాల్గొన్నారు.

శ్రీమఠం హుండీ లెక్కింపు ప్రారంభం

- శ్రీమఠం మేనేజర్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో హుండీ లెక్కింపు ప్రారంభం కాగా మొదటి రోజు రూ.3,12,82,600 వచ్చిందని, ఆ అమౌంట్‌ను బ్యాంకులో డిపాజిట్ చేసినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాఘవేంద్రస్వామి దర్శనార్థమై దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు హుండీలో వేసిన కానుకలను లెక్కించినట్లు చెప్పారు. 34 రోజుల హుండీ ఆదాయాన్ని దేవదాయ శాఖ, శ్రీమఠం అధికారులు, సేవాదారుల సమక్షంలో లెక్కించినట్లు తెలిపారు. ఇంకా లెక్కింపు కొనసాగుతోందని, మరో రూ.15 లక్షల నుంచి రూ.17 లక్షల వరకు రావచ్చని అంచనా వేశారు. మొత్తం సుమారు రూ.3.30 కోట్లకు చేరువలో ఉండవచ్చని అంచనా వేశారు.

టిడిపితోనే అభివృద్ధి...

- టిడిపి ఇన్‌ఛార్జీ, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు
- ఆదోని, కోసిగిలో 'ఇదేం..ఖర్మ'

ప్రజాశక్తి - ఆదోని

మూడున్నర ఏళ్లలో ఆదోనిలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆదోని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు విమర్శించారు. బుధవారం పట్టణంలోని 25వ వార్డు నారాయణ గుంట ప్రాంతంలో ఆ వార్డు ఇన్‌ఛార్జీ మల్లికార్జున అధ్యక్షతన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అభివృద్ధి పనులు జరగాలన్నా, ప్రజలకు పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అందాలన్నా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు. చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆదోని నియోజకవర్గంలో నిర్వహిస్తున్న 'ఇదేం ఖర్మ'కు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని తెలిపారు. వార్డులో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. నాయకులు బుద్ధారెడ్డి, వెంకటేష్, మల్లికార్జున, జై రామ్, సుబ్బు, గోనబావి గోపాల్, సిద్ధ, శాంతా, కృష్ణ, వీరేష్, 25వ వార్డు కార్యకర్తలు పాల్గొన్నారు. **కోసిగి (రూరల్)** మండలంలోని చిన్నభూంపల్లి గ్రామంలో క్లస్టర్ ఇన్‌ఛార్జీ కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సర్పంచి నరసింహులు అధ్యక్షతన 'ఇదేం ఖర్మ' నిర్వహించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. టిడిపి మండల కన్వీనర్ జ్ఞానేష్, తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, లక్ష్మీకాంత్, గోపాల్, వందగల్ మాజీ సర్పంచి నరసింహులు, చిన్న భూంపల్లి గ్రామ నాయకులు, మాజీ ఉప సర్పంచి ఉసేని, నీటి సంఘాల మాజీ అధ్యక్షులు లక్ష్మయ్య, భీమరాయుడు, పెద్దిరెడ్డి, దేవి రెడ్డి, గొల్ల కాంత్, శాంతి రాజు, రమేష్, వెంకటేష్, సాంబ, చాకలి నరసన్న, ప్రహ్లాద, దొడ్డి నరసింహులు, గోర్లీ నారాయణ, ముగలదొడ్డి శ్రీనివాస్, దొడ్డి రంగారెడ్డి, రామాంజనేయులు, ఐ టిడిపి అధ్యక్షులు సల్మాన్ రాజు, దుద్ది నాగేష్ పాల్గొన్నారు. అలాగే మండలంలోని జుమ్మాలదిన్నె గ్రామంలో 'ఇదేం ఖర్మ' నిర్వహించారు. ఎంపిటిసి హనుమంతు ఆధ్వర్యంలో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. రోడ్లు, నీటి సమస్య, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, మరెన్నో సమస్యలను ప్రజలు నాయకుల దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా టిడిపి మంత్రాలయం సీనియర్ నాయకులు పి.ముత్తారెడ్డి, పి.రామి రెడ్డి, సి.ఉలిగయ్య, సి.నర్సారెడ్డి మాట్లాడారు. ఈ సమస్యకు ఒక్కటే పరిష్కారమని, ఈ సైకో ప్రభుత్వం పోవాలని, చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రావాలని తెలిపారు. టిడిపి కోసిగి పట్టణ ప్రెసిడెంట్ చింతలగేని నర్సారెడ్డి, హనుమంతు, రామకృష్ణ, ఏసోబు, రాఘవరెడ్డి, స్వామి దాసు, రామ్మూర్తి, గోవిందు, కృష్ణ, తులసీ, రామ్, విజయ్, మల్లికార్జున, పోతుల వీరారెడ్డి, గాలెం వీరేష్, గణపతి, రాజేంద్ర నాయుడు, నాగిరెడ్డి, సోమయ్య, వీరేష్, సొట్టయ్య, బాలరాజు, విరుపాక్షి, పోతుల తిక్కన్న, పోతుల నాగరాజు, శ్రీనివాసులు, కొరివి హనుమప్ప, వీరారెడ్డి, రామిరెడ్డి, తిక్క స్వామి, ఈరన్న, మోనేష్, సతీష్ నాయుడు, ఆచారి, తిమ్మారెడ్డి, వీరారెడ్డి, వెంకన్న, అంపయ్య, నారాయణ, కొరివి తిక్కారెడ్డి, శ్రీనివాసులు, రాజు పాల్గొన్నారు.


ఆదోనిలో ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న మీనాక్షి నాయుడు


కోసిగిలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి


కోసిగి (జుమ్మాలదిన్నె)లో పాల్గొన్న టిడిపి నాయకులు

చోరీ కేసును ఛేదించిన పోలీసులు

-25 తులాల బంగారం రికవరీ

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణంలో చోరీ కేసును పోలీసులు ఛేదించారు. చోరీకి గురైన బంగారం రికవరీ చేశారు. బుధవారం ఆదోని వన్ టౌన్ పోలీసు స్టేషన్‌లో రికవరీ చేసిన బంగారు నగలు, దొంగను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సిఐ విక్రమ్ సింహ మాట్లాడారు. జులైలో ఆదోని సోనిదయ లాల్ జ్యువెల్లరీ దుకాణంలో దొంగతనం జరిగిందని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశామన్నారు. దుకాణంలో 25 తులాల బంగారు నగలు చోరీకి గురైనట్లు నిర్ధారించుకున్నామన్నారు. దర్యాప్తులో భాగంగా పలువురు అనుమానితులను విచారిస్తూ వేగం పెంచామని తెలిపారు. అందులో భాగంగానే బళ్లారికి చెందిన మహేష్ అనే నిందితుని అక్కడే మారెమ్మ ఆలయం వద్ద అదుపులో తీసుకొని విచారించినట్లు చెప్పారు. నేరం ఒప్పుకొని చోరీ చేసిన 25 తులాల బంగారు గొలుసులను స్వాధీనం చేసుకున్నామన్నారు. అరెస్టు చేసిన నిందితుని కోర్టులో హాజరు పరుచుతామని తెలిపారు. గతంలో జబ్బార్ జ్యువెల్లర్స్ దొంగలను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన హెడ్ కానిస్టేబుల్ హాజి బాషా ఈ కేసులో కూడా ప్రతిభ చూపారని ఆయనను అభినందించారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి - గోనెగండ్ల

నాణ్యమైన విత్తనాలు, మెరుగైన యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా మిరప పంటలో అధిక దిగుబడులు పొందవచ్చని సీజెంటా ఇండియా లిమిటెడ్ డిస్ట్రిబ్యూటర్ విశ్వజిత్ ట్రేడర్స్ యజమాని కె.పరమేశ్వర రెడ్డి, సీజెంటా సీడ్స్ కంపెనీ మేనేజర్ ముజీబ్ బాష, పెస్టిసైడ్ ట్రేడర్స్ మేనేజర్ వాసుదేవ రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని బోదేపాడు గ్రామంలో సీజెంటా కంపెనీ వారి ప్రహర్ మిరప విత్తనాన్ని సాగు చేసి అధిక పంట దిగుబడులు సాధించిన రామగిడ్డయ్య పొలంలో రైతు క్షేత్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మేలురకం విత్తనాన్ని ఎంపిక చేసుకొని మెరుగైన యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చుని, రైతు రామ గిడ్డయ్య నిరూపించారని తెలిపారు. ప్రహర్ మిరప విత్తనానికి అన్ని రకాల తెగుళ్లను తట్టుకునే రోగనిరోధక శక్తి అధికంగా ఉంటుందని చెప్పారు. అనంతరం అధిక దిగుబడులు సాధించిన రైతు రామ గిడ్డయ్యను పూలమాల, శాలువా, జ్ఞాపికను అందజేసి సన్మానించారు.


విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి

- మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

కార్పొరేట్ స్థాయిలో పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేసిందని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రుల కలలు నెరవేరుస్తూనే ప్రభుత్వ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. పేద విద్యార్థులు విద్యకు దూరం కాకూడదని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. వైసిపి మండల నాయకులు దాట్ల కృష్ణంరాజు, దేశాయి ప్రహ్లాదాచారి, ఉరుకుంద ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ నాగరాజు గౌడ్, ఎంపిపి అమ్రేష్, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, జడ్పిటిసి రాధా ప్రియదర్శిని, కో ఆప్షన్ సభ్యులు మాబు సాబ్, ఏకం రెడ్డి, పాఠశాల కమిటీ ఛైర్మన్ వడ్డే రాముడు, సర్పంచి పాల్ దినకరన్, మాజీ సర్పంచి అవతారం, ఉప సర్పంచి తిక్కయ్య, అబ్దుల్ సమ్మద్, సత్యప్ప స్వామి, అనిల్ కుమార్, ఎంపిడిఒ జగన్‌మోహన్ రెడ్డి, ఇన్‌ఛార్జీ తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థుల అభివృద్ధికి కృషి

-జడ్పిటిసి రామకృష్ణ

ప్రజాశక్తి- దేవనకొండ

పేద విద్యార్థుల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి విశేష కృషి చేస్తున్నట్లు ఎంఇఒ రంగస్వామి, ఎంపిపి లక్ష్మీదేవి, జడ్పిటిసి రామకృష్ణ (కిట్టు), వైసిపి మండల కన్వీనర్ మల్లికార్జున, ప్రధానోపాధ్యాయులు సుభాషిని తెలిపారు. బుధవారం దేవనకొండ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న 194 మంది విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నాడు- నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ దీటుగా అన్ని సౌకర్యాలను కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ రంజిత్ బాష, వైసిపి నాయకులు యూసుఫ్ బాష, పల్లెదొడ్డి చంద్రన్న, పాలకుర్తి ప్రతాప్, గుండ్లకొండ సురేంద్ర గౌడ్ పాల్గొన్నారు.


విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న జడ్పిటిసి రామకృష్ణ

ఆమోస్ కుటుంబానికి పరామర్శ

ఎమ్మిగనూరు : హత్యకు గురైన దళిత ఆమోస్ కుటుంబాన్ని మాల మహానాడు నాయకులు పరామర్శించారు. బుధవారం అల్వాల ఆమోస్ ఇంటిని పరిశీలించి, వారి తల్లిదండ్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాయలసీమ జిల్లాల అధ్యక్షులు సి.రంగయ్య మాట్లాడారు. ఆమోస్ హత్యకు కారకులైన వారందరినీ అరెస్టు చేసి శిక్షించాలని కోరారు. ఆమోస్ కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాల మహానాడు తాలూకా అధ్యక్షులు హుస్సేనప్ప, తాలూకా సెక్రటరీ మల్లేష్, కడివెళ్ల నాగేష్, గౌరవాధ్యక్షులు కడివెల్ల యూత్ రాముడు, మల్కా పురం తిక్కన్న, రామాంజనేయ, ఎసి.దేవదానం పాల్గొన్నారు.

పింఛన్లు ఉంచుతారా..? తీసేస్తారా..?

- రీ వెరిఫికేషన్‌కు వచ్చిన 264 పింఛన్లు

ప్రజాశక్తి - నందవరం

'నెల తిరిగిన వెంటనే ఉదయాన్నే టక్కున పింఛను మీ ఇంటి ముందుకొస్తుంది' అని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అంటున్న సందర్భాలు కోకొల్లలు. నేడు మాత్రం తమ పింఛను ఎప్పుడు తొలగిస్తారోనని పింఛనుదారులు భయాందోళనతో కొట్టుమిట్టాడుతున్నారు. పింఛను డబ్బులతోనే జీవనం గడుపుతున్న అవ్వ, తాతలను జనవరి నుంచి పింఛన్ రాదేమోనని భయం పట్టుకుంది.


నందవరం మండలంలో దాదాపు 7,062 వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళల పింఛన్లు ఉన్నాయి. ఇప్పటివరకు వృద్ధాప్య, వితంతువుకు రూ.2500, వికలాంగులకు శాతాన్ని బట్టి రూ.3 వేల వరకు ప్రతినెలా 1న వాలంటీరు రూపంలో అందించారు. వాటిలో 264 పింఛన్లు రీ వెరిఫికేషన్‌కు వచ్చాయి. మండలంలో వెరిఫికేషన్లలో ముఖ్యంగా మూడెకరాల కంటే ఎక్కువగా ఆరుతడి పొలాలు, 300 యూనిట్ల విద్యుత్ వినియోగం వంటివి ఉన్నాయి. కొంతమంది పింఛనుదారులు పొలాలు లేకపోయినా, ఎక్కడో ఆధార్ కార్డు లింక్ కావడంతో పింఛన్లు పోతాయని భయపడుతున్నారు. చిన్నకొత్తిలి గ్రామానికి చెందిన కురువ గోవిందమ్మకు నాగలదిన్నె గ్రామంలో మూడెకరాల ఆరుతడి పొలం ఉంది. ఎక్కడో ఉన్న ధర్మపురం గ్రామంలో కురువ గోవిందమ్మకు 29 సెంట్ల మెట్ట పొలం ఉందని రీవెరిఫికేషన్‌కు వచ్చింది. అలాగే కనకవీడు గ్రామంలో కురువ అనంతమ్మకు ఎలాంటి భూమి లేకపోయినా పదెకరాలకు పైగా ఉందని రికార్డుల్లో వచ్చింది. వారి పింఛన్లను ఎక్కడ తీసేస్తారోనని భయంతో ఎంపిడిఒ, తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ రెండు రోజులుగా తిరుగుతున్నారు. ఇలా వారి ఒక్కరిదే కాకుండా మండలంలో దాదాపు అన్ని సచివాలయాల్లో కలిపి రీ వెరిఫికేషన్‌కు వచ్చిన 264 మంది రోజూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. కొంతమంది కుమారుల నుంచి వేరుగా వచ్చి జీవనం సాగిస్తున్నారు. ఆ కుమారుల రేషన్ కార్డుకు లింక్ కావడంతో వీరి పింఛన్లు రీ వెరిఫికేషన్‌కు వచ్చినట్లు తెలిసింది. అత్యధికంగా పొలాలు లేకున్నా వారి ఆధార్ కార్డుకు పొలాలు లింక్ కావడంతో రీ వెరిఫికేషన్‌కు వచ్చాయి. రెవెన్యూ శాఖలో దొర్లిన తప్పుల వల్లనే చాలా వరకు రీవెరిఫికేషన్‌కు వచ్చాయని, రెవెన్యూ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని పింఛనుదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రీ వెరిఫికేషన్‌కు ఇచ్చిన 15 రోజుల్లోపు ఆ పింఛన్లను తొలగిస్తారా.., లేక కొనసాగిస్తారా అని పింఛన్‌దారులు ఎదురు చూస్తున్నారు.


నందవరంలోని సచివాలయం-3

ప్రతి పింఛన్‌ను పునరుద్ధరించాలి

- కెవిపిఎస్ మండల అధ్యక్షులు రాజు

అవ్వ, తాతలకు అన్నం పెట్టే పరిస్థితిని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి దూరం చేస్తున్నారు. పింఛను డబ్బులు పెరిగాయని సంతోషపడేలోపు తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. రీ వెరిఫికేషన్‌కు వచ్చిన ప్రతి పింఛనుదారుని పూర్తి వివరాలతో సహా మళ్లీ పునరుద్ధరించాలి. లేకపోతే ప్రజా సంఘాలను కలుపుకొని కెవిపిఎస్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళనలు చేపడతాం.



నివాళ్లర్పిస్తున్న నాయకులు

పెండేకంటి ప్రమీలమ్మ మృతి

- ఎమ్మెల్యేతో పాటు పలువురు నివాళి

ప్రజాశక్తి - సంజామల

సంజామలకు చెందిన దివంగత పెండేకంటి రఘురామయ్య సతీమణి పెండేకంటి ప్రమీలమ్మ (73) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలిసిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి, అవుకు జెడ్పిటిసి శ్రీలక్ష్మి, అన్ని పార్టీల నాయకులు సంజామలకు చేరుకుని ఆమె మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు

నారాయణ పాఠశాలను సీజ్ చేయాలి : ఎఐఎస్ఎఫ్

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

ప్రభుత్వ అనుమతులు లేకుండా నంద్యాలలోని ఎన్జీవోస్ కాలనీలో ఉన్న నారాయణ పాఠశాలను సీజ్ చేయాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా రేపు నారాయణ పాఠశాల ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్ని సార్లు పిర్యాదు చేసినా డిఇఒ, డిప్యూటీ డిఇఒ, ఆర్ఐఒలు పట్టించుకోకుండా ముడుపులకు కక్కుర్తి పడి నారాయణ స్కూల్, కాలేజీల వైపు కన్నెత్తి చూడడం లేదన్నారు. అనుమతులు లేకుండా నడుపుతున్న నారాయణ పాఠశాలను సీజ్ చేయాలన్నారు.

పింఛన్ల తొలగింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి : సిపిఐ

ప్రజాశక్తి - బనగానపల్లె

పింఛన్ల తొలగింపు నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు డి.శివ బాలకృష్ణ, కాలింగిరి రాముడు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో వారు మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలో తొలగించిన పింఛన్లను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల సమితి సభ్యుడు ఖాదర్, మహిళా సమైక్య నాయకురాలు రామసుబ్బమ్మ, నాయకులు హెూటల్ రాముడు, కుల్లాయి స్వామి తదితరులు పాల్గొన్నారు.

జోలాపురంలో ముమ్మరంగా ఆలయ నిర్మాణం

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని జోలాపురం గ్రామంలో మారెమ్మ గుడి నిర్మాణం ముమ్మరంగా సాగుతుంది. గ్రామ పెద్దలు దాతల సహకారంతో శిథిలావస్థకు చేరుకున్న మారెమ్మ గుడిని తొలగించి నూతన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రూ.16 లక్షలతో నిర్మిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.

సచివాలయాన్ని ఎంపిడిఒ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలంలోని ఉప్పలూరు గ్రామ సచివాలయంను ఎంపీడీవో సుబ్బరాజు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది బయో మెట్రిక్ హాజరును పరిశీలించారు. అనంతరం బి.తాడిపత్రి గ్రామంలో నిర్వహించిన మొబైల్ ఆధార్ క్యాంప్‌ను పరిశీలించారు. అనంతరం తాడిపత్రిలో సహజ మరణం చెందిన జింకల శ్రీనివాసులు అంత్యక్రియలకు వైఎస్ఆర్ బీమా పథకం కింద తక్షణ సహాయం ఆయన భార్య లక్ష్మి దేవికి రూ.10 వేలు అందజేశారు. సర్పంచు ఈశ్వరయ్య, మండల ఉపాధ్యక్షులు వెంకట కృష్ణారెడ్డి, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

తవ్వారు... వదిలేశారు..

- ప్రమాదాల బారిన ప్రజలు.. మూగజీవాలు...
- సకాలంలో పనులు చేయిపోయినా చర్యలు శూన్యం
- నెలలు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

నంద్యాల మండలం కానాల గ్రామంలో ఎయిర్‌టెల్ సంస్థ నిర్వాహకులు మరమ్మతుల పేరుతో రెండు నెలల క్రితం అక్కడక్కడ గుంతలు తవ్వారు. సకాలంలో పనులు పూర్తి చేయకుండా ఇష్టానుసారంగా గుంతలు తవ్వి అలాగే వదిలేశారు. గుంతలు తీసే సమయంలో గ్రామ ప్రజలు తాగునీటి పైపులు పగిలి నీరు కలుషితం అవుతుందని వారించినా వినలేదు. అధికారులతో పర్మిషన్ తీసుకున్నామని చెప్పి గుంతలు తవ్వి వెళ్లిపోయారు. గుంతలు తవ్వి రెండు నెలలు గడుస్తున్నా వాటిని పూడ్చకపోవడంతో ప్రమాదాలకు నిలయంగా మారాయి. బుధవారం ఉదయం రైతు కుమ్మరి మాన్యాలు తన బర్రెలను మేపడానికి పొలంకు తీసుకెళ్దామని వదిలేశాడు. ఓ బర్రె దారి పక్కన తవ్వి వదిలేసిన గోతిలో ప్రమాదవశాత్తు పడిపోయింది. అటు నుంచి వస్తున్న దూదేకుల కాశీం బర్రె గుంతలో పడిన విషయం గమనించి అందరినీ కేకలు వేసి పిలిచింది. దాదాపు రెండు గంటల పాటు శ్రమించి బర్రెను సురక్షితంగా బయటికి తీశారు. ప్రమాదం జరిగినప్పుడు ఎవరు చూడకపోయింటే ఆ బర్రె ప్రాణాలు పోవడమే, కాళ్లు విరగడమో జరిగి ఉండేదని, అలా జరిగింటే దాదాపు 70 నుండి 80 వేల వరకు నష్టం జరిగేదని రైతు ఆవేదన వ్యక్త వ్యక్తం చేశాడు. తవ్వి వదిలేసిన గుంతల వలన మూగజీవాలే కాకుండా చాలామంది పాదచారులు,



గోతిలో పడిన బర్రెను పైకి తీయడానికి ప్రయత్నిస్తున్న స్థానికులు

మోటార్ సైకిల్‌పై వెళ్లేవారు, మిట్నాల గ్రామానికి వెళ్లడానికి టర్నింగ్ తీసుకునేటప్పుడు ద్విచక్ర వాహనదారులు వాహనం స్కిడ్ అయ్యి గోతిలో పడి గాయపడుతున్నారు. విద్యుత్ స్తంభాల దగ్గర గుంత తీయడం ద్వారా ఆ స్తంభం కూడా ఒక పక్కకు ఒరిగిందని, అది ఎప్పుడు పడిపోతుందోనని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. చిన్నపిల్లలు



గుంత తీయడం ద్వారా ఒరిగిన స్తంభం

ఆడుకుంటున్న సమయాలలో గుంతలో పడి ప్రాణనష్టం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిర్లక్ష్యంగా తవ్వి వదిలేసిన గుంతలు పూడిపించి, ఎయిర్‌టెల్ సంస్థ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గిరి పుత్రులకు పంపిణీ చేసిన బియ్యం ఫోర్టిఫైడ్ రైస్ : తహశీల్దార్

- అవగాహన లోపం వల్లనే వదంతులు : వైద్యాధికారి
- చెంచుగూడెంలో వైద్య శిబిరం ఏర్పాటు

ప్రజాశక్తి - మహానంది

మహానంది గ్రామంలో చెంచులక్ష్మి గూడెం గిరిజనులకు పంపిణీ చేసిన బియ్యం ప్లాస్టిక్ బియ్యం కాదని, ఫోర్టిఫైడ్ రైస్ అని తహశీల్దార్ జనార్దన్ శెట్టి తెలిపారు. ప్లాస్టిక్ బియ్యం కలకలం రేపిన కారణంగా అధికారులు అప్రమత్తమై బుధవారం గిరిపుత్రుల కాలనీ వద్దకు చేరి వారి వద్ద ఉన్న బియ్యం పరిశీలించారు. తహశీల్దార్ మాట్లాడుతూ అవగాహన లోపం, అధికారుల సమాచారం లోపం వలన వందతులు వచ్చాయని, చౌక దుకాణాల ద్వారా ఇస్తున్న బియ్యం పోర్టిఫైడ్‌వని, ఈ బియ్యంలో ఫ్లోరిక్ యాసిడ్‌తో పాటు ఐరన్, బి-12 విటమిన్ ఉంటుందని మండల వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. అనంతరం చెంచుగూడెం గిరిజనులకు తిమ్మాపురం ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు, ఒఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం పోషక విలువల బియ్యంపై కరపత్రాలను



విచారిస్తున్న అధికారులు

అక్కడి గిరిజన చెంచులకి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ విజయ్, డిఎం రాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



డిపో గ్యారేజ్ ను పరిశీలిస్తున్న ఈడి

ఆర్‌టిసి డిపోను తనిఖీ చేసిన ఈడి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ ఆర్‌టిసి డిపోను బుధవారం కడప జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గోపీనాథ్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం బస్టాండు, డిపో గ్యారేజీ, సెక్యూరిటీ తదితర విభాగాల పనితీరును పరిశీలించారు. ఆర్టీసీ డిపో ప్రగతిని గురించి డిపో మేనేజర్ రాజశేఖర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. డిపో అభివృద్ధికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు.

మహాసభను విజయవంతం చేయండి : ఎంఎస్ఎఫ్

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

తెలంగాణ రాష్ట్రంలోని పాలమూరు యూనివర్సిటీలో జనవరి నెల నాలుగో తేదీన జరిగే మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం బండి ఆత్మకూరు జూనియర్ కళాశాల నందు ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ అనిల్ మాదిగ ఎంఎస్పి జిల్లా నాయకులు పుల వెంకటసుబ్బన్న మాదిగల తో కలిసి కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాసభలకు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల విద్యార్థులు హాజరై విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసింహులు, పూల విజయకుమార్, ఎమ్మెస్ఎఫ్ నాయకులు అభిరామ్, అర్జున్, రమేష్, వెంకటేష్, జీవన్లు పాల్గొన్నారు.

పార్టీకి కార్యకర్తల కృషి ఎనలేనిది: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలు చేసిన కృషి ఎనలేనిదని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నంద్యాల పట్టణంలోని ప్రథమ నంది దేవస్థానంలో నంద్యాల నియోజకవర్గ సచివాలయ కన్వీనర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషాలు మాట్లాడారు. ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలంటీర్‌తో పాటు మరో ముగ్గురిని కన్వీనర్లను, అందులో ఇద్దరు పురుషులు, ఒక మహిళను ఏర్పాటు చేసి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా చూడటం కోసమే నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మార్కెట్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, మున్సిపల్ చైర్మన్న్ మాబున్నిసా, రాష్ట్ర దృశ్య కళలు డైరెక్టర్ సునీత అమృతరాజ్, ఎపిఎస్‌పిడిసిఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ కైపరాముడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యుద్ధం శివరాం, కౌన్సిలర్లు,



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి

కోఆప్షన్ సభ్యులు, వైసిపి ఇన్చార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

గ్రామ సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీదేవి

ప్రజాశక్తి-పత్తికొండ

పత్తికొండ మండల పరిధిలోని చిన్నహుల్తి గ్రామంలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ సచివాలయాన్ని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి బుధవారం ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని గడపగడపకు మన ప్రభుత్వం ఆమె పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. జనవరి ఒకటి నుంచి పెన్షన్ రూ.2750 పెంచామని వృద్ధులకు భరోసా ఇచ్చారు. ఎంపిపి నారాయణ దాసు, జడ్‌పిటిసి ఉరుకుందమ్మ, వైసిపి అధికార ప్రతినిధి శ్రీ రంగడు, మండల కన్వీనర్ కారం నాగరాజు గ్రామ సర్పంచి, కేశవరెడ్డి , విజయలక్ష్మి తహశీల్దార్ విష్ణు ప్రసాద్, వైసిపి నాయకులు నాగరాజు ప్రభుత్వ అధికారులు వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంతర్ డిగ్రీ కళాశాలల బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూల్ స్పోర్ట్స్



రాయలసీమ యూనివర్సిటీ పరిధిలోని అంతర్ డిగ్రీ కళాశాల బాల్ బ్యాడ్మింటన్ పోటీలు బుధవారం సిల్వర్ జూబ్లీ కళాశాలల మైదానం వేదికగా ప్రారంభమయ్యాయి. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సిల్వర్ జూబ్లీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వివిఎస్ కుమార్ , రాయలసీమ యూనివర్సిటీ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డాక్టర్ శివ కిషోర్, పోటీల నిర్వాహక కార్యదర్శి డాక్టర్ వై.కళ్యాణ్ కుమార్ క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపల్ డాక్టర్ వివిఎస్.కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో సమానంగా క్రీడలలో రాణించినప్పుడే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు. వివిధ డిగ్రీ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు హాజరయ్యారు. ప్రథమస్థాని బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీకళాశాల, ద్వితీయ స్థానం బనగానలపల్లె కెజిఆర్ డిగ్రీ కళాశాల, తృతీయ స్థాన నంది కొట్కూరు బసిరెడ్డి డిగ్రీకళాశాల సాధించాయి.

విద్యామృత మహోత్సవానికి ప్రాధాన్యత

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : విద్యామృత మహోత్సవానికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ కె.వేణుగోపాల్ పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో పనిచేస్తున్నటువంటి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ అందరూ కూడా ఒక ప్రాజెక్టును ఎన్నుకొని విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునే విధంగా రూపొందించి 3 నుంచి 5 నిమిషాల లోపు విడిదిగల వీడియోను తయారు చేసి దీక్ష యాప్ లో అప్లోడు చేయాలన్నారు. ఈనెల 31 లోపు దీక్ష ఆప్ లో అప్లోడ్ చేయాలన్నారు.

13 కళాశాలలో అడ్మిషన్లు నిలిపివేత

కర్నూలు కలెక్టరేట్ : ఉమ్మడి కర్నూలు జిల్లాలోని 13 జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు నిలిపివేస్తున్నట్లు ఆర్ఐఒ గురువయ్య శెట్టి బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటన ద్వారా వెల్లడించారు. కర్నూలు నంద్యాల రెండు జిల్లాల్లో కలిపి ఉన్న 13 కళాశాలలో వచ్చేయడాది నుంచి అడ్మిషన్స్ నిర్వహించడానికి అనుమతించేది లేదని ఆయన పేర్కొన్నారు.

కర్నూలు జిల్లా అభివృద్ధిలో ఆఖరి స్థానం : టిడిపి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్



మాట్లాడుతున్న గౌరు వెంకట్‌రెడ్డి, సూర్యప్రకాశ్‌రెడ్డి

కర్నూలు జిల్లాలో వైసిపికి 14మంది ఎమ్మెల్యేలను, ఇద్దరు ఎంపిలను గెలిపిస్తే వారంతా కర్నూలు జిల్లాను అన్నిరంగాలలో అత్యంత వెనుకబడిన స్థాయికి దిగజార్చారని టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల బయ సూర్యప్రకాష్రెడ్డి, కర్నూలు, నంద్యాల పార్లమెంట్ -అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, గౌరు వెంకట్రెడ్డి విమర్శించారు. బుధవారం టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధితోపాటు జిల్లా వెనుకబాటు తనాన్ని పరిష్కరించేందుకు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి టిడిపి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. గుండ్రేవుల, వేదవతి, ఆర్‌డిఎస్ వంటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం 11జి ఓలను ఇచ్చామని, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించే నిమిత్తం ఇండస్ట్రియల్ హబ్ స్థాపనకు శ్రీకారం చుట్టారు అన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్మోహన్రెడ్డి తెలుగుదేశం ప్రభుత్వంలో అవకతవకలు జరిగాయంటూ అప్పటి ప్రభుత్వం ఇచ్చిన జిఒలను రీటెండరింగ్ పేరుతో రద్దు చేస్తూ ఉత్తర్వులిచ్చారని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధికల్పించడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. హంద్రీనీవా ద్వారా రైతులకు రానున్న మార్చి నెలాకరు వరకు నీరందివ్వాలని డిమాండ్ చేశారు. ఒకవేళ మార్చి వరకు నీరు అందివ్వని ఎడల తెలుగుదేశం పార్టీ రైతుల పక్షాన నిలిచి పోరాడటానికి సిద్ధమని హెచ్చరించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పాణ్యంలో సర్వేనెం. 133 స్థలంలో ప్రస్తుతం జగనన్న కాలని ఏర్పాటు చేసుకుంటామని పేదలు ప్రస్తుత ఎమ్మెల్యే రాంభూపాల్‌రెడ్డిని కోరుతున్నారన్నారు. కానీ ఆస్థలం మొత్తం కబ్జాకు గురైందని, స్థలాలను ఆక్రమించుకోవడంలో వైసిపి నాయకులు సిద్ధహస్తులని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నంద్యాల నాగేంద్ర, నామిశెట్టి నవీన్, పోతురాజు రవికుమార్, ప్రభాకరయాదవ్, నంది మధు. ఎస్. అబ్బాస్, పి.రావురం, పెరుగు పురుషోత్తమరెడ్డి, గోపాల్ రెడ్డి, నర్సింహులు పాల్గొన్నారు.

ఎసిబి వలలో కర్నూలు రూరల్ ఆర్ఐ, సర్వేయర్

రూ. 1.60 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు రూరల్ మండలం తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ, సర్వేయర్ లంచం తీసుకుంటూ ఎసిబి వలకు చిక్కిన వైనం బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. రూ. ఒక లక్ష 60 వేలను నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు. అందుకు సంబంధించిన వివరాలను ఎసిబి డిఎస్‌పి శివ నారాయణస్వామి వెల్లడించారు. కర్నూలు మండలం, స్టాంటన్ పురానికి చెందిన శ్రీనివాసులుకు నిర్జూరు గ్రామంలోని ఓ సర్వే నెంబర్ లో 88 సెంట్లు వ్యవసాయ భూమి ఉంది. ఇందులో 38 సెంట్లు వ్యవసాయేతర భూమిగా మార్చుటకు అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ కర్నూలు మండల రూరల్ తమశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. సదరు భూమిని సబ్ డివిజన్ చేయడానికి సర్వేయర్ జిలాని రూ. 40000, ఆర్ఐ విజయ్ కుమార్ రూ. 1.20 వేలు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో బాధితుడు ఎసిబి అధికారులను ఆశ్రయించారు. ఎసిబి అధికారులు ముందస్తుగానే వన్నిన పథకం ప్రకారం ఇరువురు నిందితులు డబ్బు తీసుకుంటూ ప్రత్యక్షంగా పట్టుబడ్డారు. ఆర్ఐ విజయ్ కుమార్ తీసుకున్న రూ. 1.20 వేలు లో మొత్తం తనే తీసుకున్నాడా డిప్యూటీ తహశీల్దార్‌కూ ఇందులో వాటా ఉందా అన్న కోణంలో అధికారులు విచారిస్తున్నట్లు డిఎస్‌పి శివ నారాయణస్వామి తెలిపారు. ఈ దాడిలో ఎసిబి సిఐలు కష్ణారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, కృష్ణయ్య, ఇంతియాజ్, వంశీనాథ్, ఎస్ఐ వెంకటరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న నగదుతో ఎసిబి అధికారులు

ఉద్యోగ మేళా కు విశేష స్పందన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్: నగరంలోని స్థానిక ఈ తాండ్రపాడు స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో డైకిన్ కంపెనీ ప్రతినిధులు అరుణ్ ప్రసాద్ , హెచ్ ఆర్ మేనేజర్, జి విజయ్‌కుమార్ , ధవల్ సాగర్ ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూ లు నిర్వహించరు. ఈ కార్యక్రమంలో దాదాపుగా 20 మంది జాబ్ మేళా ఇంటర్వ్యూలో పాల్గొనగా 10 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.శ్రీకాంత రెడ్డి , పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపల్ అసిస్టెంట్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డి హాజి పాల్గొన్నారు.

నాణ్యమైన టైల్స్ అందించడమే శీనివాస ఫ్లోర్స్ లక్ష్యం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్



నాణ్యమైన టైల్స్‌ను కర్నూలు ప్రజలకు అందిండానికి శ్రీనివాస ఫ్లోర్స్ ను 2009లో ప్రారంభించామని ఎండి మల్లికార్జున తెలిపారు. ఇటాలియన్ మార్బుల్స్, గ్రానెట్స్, వుడెన్ ఫ్లోరింగ్, వాల్ పేపర్స్‌తో మా శ్రీనివాస ఫ్లోర్‌ను ప్రారంభించామన్నారు. కర్నూలు ప్రజలకు మహానగరాల్లో దొరికే టైల్స్ ను అందించాలన్న ఉద్దేశంతో కజారియ, ఎజియల్ టైల్స్ తో సమన్వయం అయ్యామన్నారు. మా నుంచి కొన్న కొనుగోలుదారుల నుండి మంచి స్పందనఉందన్నారు. మంచి గృహనిర్మాణం చేసుకొనేవారికి మంచి వస్తువులు అందించగలుగుతున్నామన్నారు. షోరూంలలో రాయలసీమ లోనే మొదటిదన్నారు. ఇండియాలో అతిపెద్ద ప్లాంట్ కాళహస్తిలో ఉందని, మేము అక్కడి నుండి టైల్స్‌ను తెప్పిస్తున్నామని, మా టైల్స్ శుభ్రపరచడం వల్ల కలిగే నష్టాలను తగ్గిస్తాయన్నారు. మృధువైన, సొగసైన నేల ముగింపును అందిస్తాయన్నారు. పెద్ద టైల్స్ మీ ఇల్లు లేదా ఆఫీసు మరింత విశాలంగా కనిపించడంలో సహాయపడతాయన్నారు. మీ ఇల్లు లేదా ఆఫీసులో ఖరీదైన పాలరాయి లేదా గ్రానైట్‌కు బదులుగా పెద్ద టైల్స్‌ని ఉపయోగించడం మంచిదన్నారు. పెద్ద పలకలను వ్యవస్థాపించేటప్పుడు, పలకలను కొలవడం, కత్తిరించడం కూడా తగ్గుతుంది. చాలా త్వరగా , సులభంగా ఇన్‌స్టాల్ చేయబడుతుంది. పెద్ద టైల్స్ చాలా బహుముఖంగా ఉంటాయి. అతుకులు లేని రూపాన్ని సృష్టిస్తాయన్నారు.

నారా లోకేష్‌ను కలిసిన బత్తిన లోకనాథ్

ప్రజాశక్తి-పత్తికొండ



లోకేష్‌తో లోకనాథ్

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌ను తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి, నలకదొడ్డి మాజీ సర్పంచి బత్తిన లోకనాథ్ మంగళవారం రాత్రి హైదరాబాదులో జూబ్లీహిల్స్ లోని నారా లోకేష్ స్వగృహంలో కలిశారు. తెలుగు యువత 2023 నూతన సంవత్సర డైరీని నారా లోకేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బత్తిన లోకనాథ్ మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గం ఇన్చార్జి కెఇ.శ్యాంబాబు గెలుపు కోసం పనిచేస్తామని తెలిపారు. పత్తికొండ నియోజకవర్గంలో వైసిపి అరాచకాలను నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. జనవరి 27 నుండి ప్రారంభమయ్యే నారా లోకేష్ పాదయాత్రకు తెలుగు యువత సన్నద్ధంగా ఉన్నట్లు లోకేష్‌కు తెలిపారు.



సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

సమస్యలు తెలుసుకునేందుకే వస్తున్నా : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్


సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకే ప్రజల వద్దకు వస్తున్నానని కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ హాఫీజ్ ఖాన్ అన్నారు. బుధవారం కర్నూలు నగరంలోని తెలుగుగేరి, డాక్టర్ గఫ్ఫార్ స్ట్రీట్ 9వ వార్డ్ 23వ సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు వార్డు నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పార్టీలకు , రాజకీయాలకు అతీతంగా పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వం జన్మభూమి కమిటీల పేరుతో తీవ్ర అసమానతలను చూపిందన్నారు. ప్రతి ఇంటికి న్యాయం చేసిన ప్రభుత్వం వైసిపి అన్నారు. పుట్టిన పిల్లవాడి దగ్గర నుంచి పండు ముసలి వారి వరకు సంక్షేమ ఫలాలు అందేలా పథకాలు ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు 9వ వార్డ్ కార్పొరేటర్ పుల్లమ్మ, నవీన్, పర్వేజ్ ఖాన్,రశేఖర్, మజీద్ ఖాన్, తబ్రేజ్ ఖాన్, సమీనా, నాజిమా,జావీద్, అభిద్, ఎల్లేష్, ఇక్బాల్, షాకీర్, మెహబూబ్, గోవింద్ రాజులు, అబ్దుల్లా, పీ. నూర్ అహ్మద్,బీడీ సలాం, అబ్దుల్ రెహమాన్, ఇర్ఫాన్ చావుస్, సలీం, అక్బర్, నౌషాద్, ఫరూక్, ఇమ్రాన్ అలీ,అమీర్, నజీర్ స్థానిక పాల్గొన్నారు.

రిలయన్స్ ట్రెండ్స్ నూతన స్టోర్ ప్రారంభం

ఆకర్షణీయమైన ప్రారంభోత్సవ ఆఫర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : భారత దేశంలో అతి పెద్ద , వేగంగా వృద్ధి చెందుతున్న అపెరల్, ఫుట్వేర్ , యాక్ససరీస్‌ప్రత్యే చైన్ రిలయన్స్ ట్రెండ్స్ కర్నూల్ జిల్లాలోని జిటివి అనంత సిటీ స్క్వేర్ మాల్ న్యూ బస్‌స్టాండ్ రోడ్ రివర్ వ్యూ కాలనీ కర్నూలు తమ 3వ నూతన స్టోర్‌ను ప్రారంభించింది. 12600 అడుగుల విస్తీర్ణం గల ఈ నూతన ట్రెండ్స్ స్టోర్ అత్యాధునిక రూపంతో మంచి నాణ్యత , ఆకర్షణీయమైన దుస్తుల శ్రేణిని కలిగి ఉంది. ప్రత్యేకమైన ప్రారంభోత్సవపు ఆఫర్ కింద రూ.3999 షాపింగ్ చేస్తే రూ.249కి ఆకర్షనీయమైన బహుమతి పొందవచ్చు. అంతే కాదు రూ.3999 కొనుగోలుపై వినియోగదారులు రూ.2000 విలువగల కూపన్లు పూర్తి ఉచితంగా పొందగలుగుతారన్నారు.

ప్రజాశక్తి
గురువారం 29 డిసెంబర్ 2022 5 నంద్యాల





మాట్లాడుతున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

కమ్యూనిస్టులు లేకపోతే దేశం అధోగతి

- సమాజానికి కమ్యూనిస్టుల అవసరం ఎంతో ఉంది
- ప్రజల్లో మేమున్నామనే నమ్మకాన్ని కల్పించండి
- సిఐటియు మహాసభలో ఆర్‌జిఎం విద్యాసంస్థల అధినేత ఎం.శివరాం



ప్రతినిధుల మహాసభలో మాట్లాడుతున్న ఆహ్వాన సంఘం అధ్యక్షులు మిద్దె శివరాం, వేదికపై సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏసురత్నం, ఎ.నాగరాజు తదితరులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రస్తుత పరిస్థితుల్లో సమాజానికి కమ్యూనిస్టుల అవసరం ఎంతో ఉందని, కమ్యూనిస్టులు లేకపోతే దేశం అధోగతి పాలవుతుందని రాజీవ్‌గాంధీమెమోరియల్ (ఆర్‌జిఎం) విద్యాసంస్థల అధినేత, సిఐటియు మహాసభ ఆహ్వాన సంఘం అధ్యక్షులు విద్దె శివరాం పేర్కొన్నారు. సిఐటియు నంద్యాల జిల్లా 2వ మహాసభలో భాగంగా రెండో రోజు బుధవారం ప్రతినిధుల సభలో మాట్లాడారు. సిఐటియు సభ్యుల సంఖ్య పెరగాలన్నారు. దేశంలో పెట్రోల్, డీజిల్, నిత్యావసర ధరలు పెరిగిపోతున్నాయని, పేదలపై పడుతున్న భారాలను తగ్గించాలంటే కమ్యూనిస్టుల ప్రభావం పెరగాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలపై ఎవరి స్థాయిలో వారు పోరాడాలని, కార్మికులు ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. ప్రజలకు సమస్యలు వచ్చినప్పుడు మేమున్నామనే నమ్మకాన్ని కల్పించాలన్నారు. దేశంలో మార్పునకు నాంది పలికినవి కమ్యూనిస్టు పార్టీలనని, మారుతున్న పరిస్థితుల్లో కమ్యూనిస్టులు వాటిని అందిపుచ్చుకొని ప్రజల పక్షాన నిలబడాలని కోరారు. ప్రతి వ్యక్తి ప్రభుత్వానికి టాక్స్ కడుతున్నారని, ప్రభుత్వ ఖజానాలో ప్రజల డబ్బు ఉందని 70 యేళ్లయినా నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పన సరిగ్గా లేకపోవడం శోచనీయమన్నారు. ప్రస్తుత రాజకీయ పార్టీల్లో ఉన్న ప్రజా ప్రతినిధులకు ప్రజా సమస్యలపై అవగాహన ఉంటే దేశం అభివృద్ధి చెంది ఉండేదని అన్నారు. కమ్యూనిస్టులు ఉంటేనే సమాజం బాగుంటుందని నమ్మిన వాళ్లలో నేను ఒకడినని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో ప్రజలకు మరింత అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై మరింత పోరాటాలు చేయాలని కోరారు.

కార్మికులను బానిసలుగా మారుస్తున్న కేంద్రం
- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మి

కార్మికులు పోరాటాలు చేసి సాధించుకున్న 44 చట్టాలను ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 4 కోడ్‌లుగా మారుస్తూ, 29 చట్టాలను రద్దు చేసి కార్మికులను బానిసలుగా తయారు చేస్తుందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మి విమర్శించారు. సిఐటియు జిల్లా మహాసభ ముగింపులో ఆమె మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గంపై దాడిని తీవ్రతరం చేస్తున్నాయని, దాడిని ఎదుర్కోవాలంటే కార్మిక వర్గం ఐక్యంగా ఉండాలన్నారు. కార్మిక శక్తి ప్రభుత్వాలకు చూపించాలన్నారు. రాబోయే కాలంలో కార్మిక వర్గాన్ని మరింత ఐక్యం చేసే బాధ్యతను సిఐటియు భుజాన వేసుకోవాలన్నారు. స్కీమ్ వర్కర్లపై రాజకీయ దాడులు పెరిగిపోతున్నాయని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో కార్మికులు, రైతులు, విద్యార్థులను కలుపుకొని ఐక్య పోరాటాలు చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం స్కీమ్ వర్కర్లందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని అనేక రూపాల్లో పోరాటం చేస్తున్నా నేటికీ స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. మతం, కులం పేరుతో బిజెపి రాజకీయాలు చేస్తుంటే వైసిపి ప్రభుత్వం చూస్తూ ఉందని, వీటిని కార్మిక వర్గం తిప్పి కొట్టాలన్నారు. రాబోయే కాలంలో కార్మిక, కర్షక, రైతాంగ, ఉద్యోగ,యువత, మహిళలంతా కలిసి ఐక్య పోరాటాలను విజయవంతం చేయాలన్నారు.

మహాసభలో ఆమోదించిన తీర్మానాలు

మహాసభ పలు తీర్మానాలను ఆమోదించింది. విశాఖఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను ఆపాలని, స్కీం వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని, కడపలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయాలని, అసంఘటిత రంగం కార్మికులకు సమగ్ర చట్టం అమలు చేయాలని, నంద్యాల జిల్లాలో అగ్రికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, ప్రైవేటు ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు జీవో నెంబర్ 21 రద్దు చేసి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న స్వచ్ఛభారత్ గ్రామపంచాయతీ కార్మికులకు రూ. 26,000 వేతనం ఇవ్వడంతో పాటు వారికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రాజకీయ వేధింపులు ఆపాలని తీర్మానం చేశారు. భవన నిర్మాణ కార్మికులకు లేబర్ డిపార్టుమెంట్ ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగించాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిలో ఉన్న సొమ్మును ఇతర పథకాలకు వాడరాదని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ తక్షణమే రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది.

మహిళలకు కార్మిక వర్గం అండగా ఉండాలి
- ఐద్వా జిల్లా అధ్యక్షురాలు టి.నిర్మల



మహిళలపై జరుగుతున్న దాడులను, హత్యలను అరికట్టేందుకు కార్మిక వర్గం ముందుండాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు టి.నిర్మల కోరారు. ఒకే చోట పని చేసే స్త్రీ పురుషులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా మహాసభలో ఆమె సౌహార్ధ సందేశం ఇచ్చారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఐక్యరాజ్యసమితి కూడా ఆమోదం తెలిపిందన్నారు. రోజు రోజుకు మహిళలపై దాడులు పెరిగిపోతున్నాయని, పిల్లలు పుట్టలేదని భర్తలు, మామ కలిసి చంపే రోజుల్లో మనం ఉంటున్నామంటే సిగ్గుచేటని అన్నారు. ఇళ్లలో మహిళలపై జరుగుతున్న గృహ హింసను, వేధింపులను అరికట్టేందుకు కార్మిక వర్గం ముందుకు రావాలన్నారు. కార్మికకర్షక మహిళా సమస్యలపై కలిసికట్టుగా పోరాడడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

ఢిల్లీ రైతాంగ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి
- ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ. రాజశేఖర్



ఢిల్లీ రైతాంగ స్ఫూర్తితో రానున్న రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్ పేర్కొన్నారు. సిఐటియు జిల్లా మహాసభలో సౌహార్ధసందేశం ఇచ్చారు. కార్మిక, కర్షకుల పక్షాన సిఐటియు అహర్నిశలు పోరాడుతున్నందుకు రైతు సంఘం తరఫున ధన్యవాదాలు తెలిపారు. రైతులు నేడు అతివృష్టి, అనావృష్టితోపాటు మరో వైపు కల్తీ విత్తనాలతో నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రైతులు, కార్మికులు ఐక్యంగా పోరాడాలన్నారు. అలాంటి రైతాంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా రాబోయే కాలంలో కార్మిక, కర్షకులు ఐక్యంగా పోరాడాలన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక
అధ్యక్షులుగా ఏసురత్నం, ప్రధాన కార్యదర్శిగా నాగరాజు





సిఐటియు ద్వితీయ జిల్లా మహాసభలో 70 మందితో జిల్లా కౌన్సిల్‌ను ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా నూతన కమిటీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా వి.యేసురత్నం, ఎ.నాగరాజులను ఎన్నుకున్నారు. 45 మందితో నూతన కమిటీ ఆరు మందిని కోఆప్షన్ సభ్యులుగా మొత్తం 52 మందితోని నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 19 మందిని ఆఫీస్ బేరర్లుగా ఎన్నుకున్నారు. కోశాధికారిగా ఎ.తిరుపతయ్య, జిల్లా ఉపాధ్యక్షులుగా టి.మద్దులు, వై.ఎల్లయ్య , కెఎండి. గౌస్, కె.భాస్కర్‌రెడ్డి ,జి.శోభారాణి , రామ్‌నాయక్, జి గురుస్వామిని ఎన్నుకున్నారు. కార్యదర్శులుగా టి.శ్రీనివాసులు , జెవి సుబ్బయ్య, ఎం.నిర్మల, కె. శివరాం , వి.బాలవెంకట్ , వెంకటలింగం, దర్శనం లక్ష్మణ్ , జి నాగమణి, జి రమణకుమారి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

యూనిట్ల స్థాపనకు ఔత్సాహికులను గుర్తించండి
- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన, డొమెస్టిక్ మార్కెటింగ్ పథకాల కింద లబ్ధిదారులను గుర్తించి యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఛాంబర్‌లో మత్స్య సంపద, డొమెస్టిక్ మార్కెటింగ్ విధానాలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు మంజూరైన 10 లక్షల విలువ గల 26 డెలిషియస్ రెస్టారెంట్లు, 20 లక్షల విలువ గల 7 సూపర్ రెస్టారెంట్లు, 50 లక్షల విలువ గల 2 లాంజ్ రెస్టారెంట్లు, కోటి రూపాయల విలువతో 3 ఆక్వా హబ్‌ల ఏర్పాటుకు లబ్ధిదారులను గుర్తించాలన్నారు. జనరల్ కేటగిరీ కింద 40 శాతం సబ్సిడీతో, మహిళలు, షెడ్యూల్డ్ కులాల వారికి 60 శాతం సబ్సిడీతో ఏర్పాటు చేయడానికి లబ్ధిదారులను గుర్తించి యూనిట్లను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చికెన్, మటన్ కంటే చేపలు, రొయ్యలను ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిదని గుర్తించి యూనిట్లను ఏర్పాటు చేసుకోవలసిందిగా ఔత్సాహికులను ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. సమావేశంలో మత్స్య శాఖ జెడి రాఘవరెడ్డి, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, మెప్మా పిడి, మార్కెటింగ్ ఎడి, ఇండస్ట్రియల్ అధికారులు పాల్గొన్నారు.

ఉమ్మడి పౌరస్మృతిని వ్యతిరేకిస్తూ నిరసన దీక్ష
- దీక్షకు కాంగ్రెస్, టిడిపి, సిపిఎం, సిపిఐ, ప్రజా సంఘాల నేతలు మద్దతు

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

ఉమ్మడి పౌర స్మృతి బిల్లును వ్యతిరేకిస్తూ నంద్యాల తాలూకా ఆఫీసు ఎదురుగా ప్రజాస్వామ్య లౌకిక ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిరసన దీక్ష బుధవారం చేపట్టారు. ఈ దీక్షను జమాతీ ఇస్లామీ హింద్ సీనియర్ నాయకులు జనాబ్ మోమిన్ గౌస్ మోదిన్ ప్రారంభించారు. పిడిఎస్యూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ రఫీ అధ్యక్షతన జరిగిన ఈ దీక్షలో ప్రజాస్వామ్య లౌకిక ఐక్యవేదిక కన్వీనర్ మొహమ్మద్ అబులైస్, కో కన్వీనర్ మస్తాన్ ఖాన్, ఆవాజ్ జిల్లా కన్వీనర్ మస్తాన్వలి, పిడిఎస్యూ జిల్లా అధ్యక్షులు రఫీ, జమాతీ ఇస్లామి నంద్యాల అధ్యక్షులు అబ్దుల్ సమద్, హుస్సేని, భాస్కర్‌లు కూర్చున్నారు. ఈ దీక్షకు మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్సీ ఎన్ఎండి ఫారూఖ్, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చింతల మోహన్ రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, ఐయూఎంఎల్ మౌలానా అబ్దుస్ సలాం, ఆవాజ్ పట్టణ అధ్యక్షులు బాబూల్లా, ఇమాముల సంఘం నాయకులు మౌలానా అబ్దుల్లా, అబ్దుల్ హాది, టిడిపి నాయకులు జిల్లెల్ల శ్రీరాములు, అసదుల్లా, మునీర్ తదితరులు మద్దతు తెలిపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ అధిష్టానంతో మాట్లాడి లోక్‌సభలో ఉమ్మడి పౌరస్మృతి బిల్లుకు వ్యతిరేకంగా ఓటు ఇవ్వమని కోరతామని, మోడీ, ఈడీకి భయపడి అన్ని పార్టీలు మద్దతు తెలిపాయి తప్ప వాస్తవానికి ఈ అందరూ వ్యతిరేకించారని అన్నారు. వక్తలు మాట్లాడుతూ దేశంలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలందరూ కలసి ప్రజాస్వామ్య లౌకిక వాదులుగా తమ ఐక్యత చాటుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే రాజ్యసభలో ఈ బిల్లును కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ లాంటి పార్టీలు వ్యతిరేకించాయని చెప్పారు. అలాగే లోక్ సభలో బిల్లుకు వ్యతిరేకంగా వైసిపి, టిడిపిలు తమవంతు బాధ్యతగా పోరాడాలన్నారు. నిరుద్యోగత, ఆర్థికమాంద్యం, ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ, మతద్వేషం, భాషాద్వేషాల సమస్యలను పక్కదోవ పట్టించడానికి ఓటుబ్యాంక్ కోసం బిజెపి ఈ బిల్లును ముందుకు తెచ్చిందని అన్నారు. విభిన్న మతాలు, కులాలు, జాతులు గల భారతదేశానికి ఉమ్మడి పౌరస్మృతి తేవడం సరైన విధానం కాదన్నారు. ఈ బిల్లు తేవడం ద్వారా ముస్లిం, క్రిస్టియన్, గిరిజన, ఆదిమవాసుల రాజ్యాంగ ప్రాథమిక హక్కులను కాలరాయడమే అవుతుందని అన్నారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ బిల్లుకు ఆమోదం తెలపకూడదని కోరారు. అనంతరం నంద్యాల ప్రభుత్వ ఖాజి జనాబ్ ముహమ్మద్ సందాని దీక్షలో పాల్గొన్నవారికి నిమ్మరసం ఇవ్వడంతో దీక్షను విరమింపచేశారు.



దీక్షనుద్దేశించి మాట్లాడుతున్న ఎన్ఎండి ఫరూక్

ఇండస్ట్రియల్‌కు సారవంతమైన భూములా..?
- ప్రభుత్వ నిర్ణయం విరమించుకోవాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

ప్రజాశక్తి - నంద్యాల

ఇండస్ట్రియల్ కోసం రెండుకార్లు పంటలు పండే సారవంతమైన భూములను తీసుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న నిర్ణయాన్ని తక్షణమే విరమించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నంద్యాల మండలం చాబోలు గ్రామంలో భూములను ఇండస్ట్రియల్ భూములుగా మార్చే ప్రకటనను ప్రభుత్వం, అధికారులు విరమించుకోవాలన్నారు. చాబోలు గ్రామం భూములు సారవంతమైనవని, ఏడాదికి రెండు పంటలు పండుతాయని చెప్పారు. వీటిని పారిశ్రామిక భూములుగా మారుస్తూ ప్రభుత్వం ప్రకటన జారీ చేయడాన్ని సిపిఎంగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. గ్రామస్తులు, రైతుల అనుమతి లేకుండా ఏకపక్షంగా ప్రకటన చేయడాన్ని ఆయన ఖండించారు. బాగా పండే పంట పొలాలను ఇండస్ట్రియల్ భూములుగా మార్చే ప్రక్రియను వెంటనే ఆపాలన్నారు. గ్రామసభ నిర్వహించి రైతులు, ప్రజల నిర్ణయం మేరకు ప్రభుత్వం వ్యవహరించాలన్నారు. రైతుల అభిప్రాయానికి భిన్నంగా అధికారులు వ్యవహరిస్తే గ్రామ ప్రజలు, రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



సిఎం సహాయ నిధి చెక్కు అందజేస్తున్న ఎంపిపి నాయక్ మహమ్మద్ వసీం

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

శిరివెళ్ల : శిరివెళ్లకు చెందిన కేరళ ఫరీదాకు సిఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ. 2 లక్షలు చెక్కును శిరివెళ్ల ఎంపిపి నాయక్ మహమ్మద్ వసీం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ వైద్య ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ఆర్థికంగా వెనుకబడిన్న నిరుపేద కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీ, 104, ఫ్యామిలీ డాక్టర్, సిఎం రిలీఫ్ ఫండ్, సహాయ నిధి, తదితర పథకాల ద్వారా ఆదుకుంటున్నారని పేర్కొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

నంద్యాల అర్బన్ : నంద్యాలలోని ఒకటవ వార్డులో గల పివి నగర్‌లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు మునిసిపల్ కమిషనర్‌ను కోరారు. బుధవారం కాలనీ ప్రజలు మీడియాతో మాట్లాడుతూ నీటి సమస్యను పరిష్కరించాలని అధికారులకు విన్నవిస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. వాటర్ వదిలే ఎన్ఎంసి మధు పట్టించుకోకపోగా నీళ్ల ట్యాంకర్‌ను సైతం కాలనీ ప్రజల ఇళ్ల వద్ద నిలబెట్టడం లేదన్నారు. వైసిపి నాయకుల ఇంటి దగ్గర తప్ప ఎవరు చెప్పిన వినేది లేదని నిర్లక్ష్యంగా చెబుతున్నాడని చెప్పారు. ఇప్పటికైనా కమిషనర్ స్పందించ ట్యాంకర్ డ్రైవర్‌పై చర్యలు తీసుకుని నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

రతన్ టాటాను ఆదర్శంగా తీసుకోవాలి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

విద్యార్థులు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వ్యాపారవేత్త రతన్ టాటాను ఆదర్శంగా తీసుకోవాలని కెవి సుబ్బారెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ భూమా శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కెవి సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాలలో రతన్ టాటా జన్మదిన వేడుకలను విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భూమా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పద్మభూషణ్, పద్మ విభూషణ్‌తోపాటు ఎన్నో ప్రతిష్టాత్మకమైన అనేక అవార్డులను అందుకున్న గొప్ప మానవతా విలువలు కలిగిన వ్యాపారవేత్త రతన్ టాటాను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, దేశ్ పాండే ట్రస్టు సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న దృశ్యం



ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి ప్రజాశక్తి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పాములపాడు

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా వార్తలు ప్రచురిస్తూ సమస్యల పరిష్కార దిశగా ప్రజాశక్తి వార్త పత్రిక పనిచేస్తోందని నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. ప్రజాశక్తి-2023 పాములపాడు క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాశక్తి పత్రిక కార్మిక, కర్షక, బడుగు, బలహీన వర్గాల ప్రజల పక్షాన ఉంటూ.. వారి సమస్యలను ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం దృష్టికి తెస్తూ పరిష్కరించేందుకు నిరంతరం పనిచేస్తోందన్నారు. ప్రజాశక్తి దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఆ కార్యక్రమంలో తహశీల్దార్ రత్న రాధిక, ఎంపీడీవో సుమిత్రమ్మ, వైసీపీ నాయకులు రామలింగేశ్వర రెడ్డి, సర్పంచ్ మేకల భాగ్యమ్మ, ఎంపీటీసీ రమాదేవి, ఎంఈఓ బాలాజీ నాయక్, పేరెంట్ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, సర్పంచి మౌలాలి, ఎంఇఒ లు సుభాను, శ్రీరాములు, ఫైజూన్ షాబేగం, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-2023 క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆర్థర్ తదితరులు

ఫోర్టిఫైడ్ బియ్యంపై అపోహలు వద్దు : జెసి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

బలవర్ధకమైన ఫోర్టిఫైడ్ బియ్యం ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని, ఈ బియ్యంపై ఎలాంటి అపోహలు లేకుండా వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి బుధవారం ఒక ప్రకటన ద్వారా కోరారు. మొబైల్ వాహనాల ద్వారా కార్డుదారులకు పంపిణీ చేసే ఫోర్టిఫైడ్ బియ్యం ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే బల వర్ధకమైన బియ్యమన్నారు. ఇవి నకిలీ, ప్లాస్టిక్ బియ్యం కాదని, ప్రజలు ఎలాంటి అపోహలు లేకుండా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ బియ్యంలో గర్భిణులలో, బాలికల్లో రక్తహీనతను నివారించే ఐరన్, గర్భస్థ వికాసం కోసం ఫోలిక్ యాసిడ్, నాడీ వ్యవస్థ అభివృద్ధికి విటమిన్ బి-12 తదితర సూక్ష్మ పోషకాలు వున్నాయని తెలిపారు. కొన్ని బియ్యపు గింజలు ప్లాస్టిక్‌ని పోలి ఉంటాయని, వాటిపై ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. మహానంది మండలం చెంచులక్ష్మీ గూడెంలో 50 మందికి కల్తీ రేషన్ బియ్యం తినడం వల్లే అస్వస్థత కలిగినట్లు మీడియాలో ప్రసారమయిన అంశంపై విచారణ జరిపించగా ప్రజలు ఎటువంటి అస్వస్థతకు గురి కాలేదని వెల్లడైందన్నారు. అక్కడి ప్రజలందరూ ఆరోగ్యంగానే వుండడంతో... వారు ఫోర్టిఫైడ్ బియ్యాన్ని నకిలీ బియ్యంగా అపోహ పడినట్లు విచారణలో తెలిసిందన్నారు. పత్రికలు, ప్రసార మాధ్యమాలు కూడా ప్రజలు అపోహలకు గురి కాకుండా ఫోర్టిఫైడ్ బియ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు. ఈ బియ్యాన్ని వండేటప్పుడు కొద్దిగా నీరు తగ్గించి వండితే అన్నం బాగా ఉంటుందని, రెండు నుంచి మూడు పర్యాయాలు వండితే నీళ్ల ఎసరు ఎన్ని వేయాలో తెలిసిపోతుందని వివరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న చింతల మోహనరావు

ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - నంద్యాల

కాంగ్రెస్‌పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం నంద్యాల కమిటీ ఆధ్వర్యంలో కల్పనా సెంటర్లో కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన రావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 1885లో స్థాపించిన భారత జాతీయ కాంగ్రెస్ స్వాతంత్ర ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించిందని తెలిపారు. కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఊకోట్టు వాసు, జిల్లా ఉపాధ్యక్షులు శివరాం రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కరాటే బాలకృష్ణ, యూత్ నాయకులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో మౌలిక వసతులన్నీ కల్పిస్తాం
- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

జగనన్న కాలనీల్లో మౌలిక వసతులన్నీ కల్పిస్తామని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం కొలిమిగుండ్లలోని జగనన్న కాలనీ గృహ నిర్మాణాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలో సమస్యలను లబ్ధిదారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం 70 లక్షలు మంజూరయ్యాయని, ఓహెచ్‌అర్ ట్యాంక్ పైపులైన్‌తో పాటు విద్యుత్ సౌకర్యం త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఛైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల ఇళ్లను మంజూరు చేశారని తెలిపారు. కార్యక్రమంలో తాసిల్దార్ ధోని ఆల్ఫ్రెడ్, ఎంపీడీవో సుబ్బరాజు, వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి, పేరం సత్యనారాయణరెడ్డి, నాయకులు చింతలపల్లె నీలం సంజీవ కుమార్ రెడ్డి, కేవీ నారాయణరెడ్డి, పేరం సూర్య నారాయణరెడ్డి, లబ్దిదారులు పాల్గొన్నారు.



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

బెస్త కాలనీలో విద్యుత్ సమస్య పరిష్కారం

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరంలోని బెస్త కాలనీలో నెలకొన్న విద్యుత్ సమస్యను పరిష్కరించినట్లు విద్యుత్ ఏఇ రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా కాలనీవాసులు 6 విద్యుత్ స్తంభాలు కేబుల్ కావాలని కోరారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలు కేబుల్‌ను కాలనీలో ఏర్పాటు చేయాలని చెప్పడంతో ఏర్పాటు చేశామన్నారు.

రోడ్డు ప్రమాదంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు మృతి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

విశ్వబ్రాహ్మణ సంఘం దొర్నిపాడు మండల అధ్యక్షుడు వడ్ల గురుమూర్తి ఆచారి (55) బుధవారం ఆటో ఢీకొనడంతో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఉదయం వాకింగ్ చేస్తూ ఇంటికి తిరిగి వస్తుండగా కోవెలకుంట్ల నుంచి వస్తున్న ఆటో పొగ మంచు కారణంగా కనబడకపోవడంతో గురుమూర్తిని ఢీకొనడంతో తలకు తీవ్ర గాయమై అక్కడక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనలో మరో ఇద్దరు గాయపడ్డారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. గురుమూర్తి ఆచారి మృతి పట్ల రాష్ట్ర యాదవ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల నాగేశ్వరరావు యాదవ్, వైసిపి నాయకులు కాకునూరు మనోహర్ రెడ్డి, లక్ష్మీ రెడ్డి, తాలూకా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు సంతాపం తెలిపారు.

అనారోగ్యంతో టిడిపి నాయకుడు మృతి
- నివాళులర్పించిన బిసి ఇందిరా

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని యనకండ్ల గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు ముక్కమల్ల రవి (26) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా గ్రామానికి చేరుకుని రవి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరా మాట్లాడుతూ ముక్కమల్ల రవి టిడిపి అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని తెలిపారు. గ్రామ ఉపసర్పంచి బొబ్బల గోపాల్ రెడ్డి, టిడిపి నాయకులు బాల తిమ్మారెడ్డి పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న బీసీ ఇందిరా


ధర్మారెడ్డిని పరామర్శిస్తున్న అనిల్ కుమార్ యాదవ్, కర్నూలు ఎస్పి

ధర్మారెడ్డికి పలువురు పరామర్శ

ప్రజాశక్తి - జూపాడుబంగ్లా

టిటిడి ఇఒ ధర్మారెడ్డి కుటుంబాన్ని పలువురు పరామర్శించారు. బుధవారం మండలంలోని పారుమంచాల గ్రామంలో ధర్మారెడ్డి స్వగ్రామానికి వచ్చి మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, కర్నూలు జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరరావు ధర్మారెడ్డిని పరామర్శించారు. చంద్రమౌళి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇటీవల ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళి గుండెపోటుతో అకాలమరణం పొందిన విషయం విధితమే. ఎపి రైతు సంఘం జిల్లా నాయకులు పి వెంకటేశ్వర్లు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పి పకీర్ సాహెబ్, ఎం కర్న, రైతు సంఘం నాయకులు బెస్త రాజు, పూజారి రామిరెడ్డి, టి రసూల్, దుబాయ్ బాబు వెళ్లి చంద్రమౌళి రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.


చంద్రమౌళి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

ఇచ్చిన పట్టాలకు భూములు చూపించాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఆత్మకూరు

మిడుతూరు మండలంలో దళితులకు ఇచ్చిన పట్టాలకు భూములు చూపించాలని ఆత్మకూర్ ఆర్‌డిఒ దాసుకు సిపిఎం జిల్లా నాయకులు ఎం నాగేశ్వర రావు, మిడుతూరు మండల కార్యదర్శి పి ఓబులేసు, రైతు సంఘం నాయకులు బేస్తరాజు, మిడుతూరు గ్రామ రైతులతో కలిసి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ మిడుతూరు మండల కేంద్రంలో 1996లో 40 కుటుంబాలకు అలగనూరు పొలిమేరలో దళితులకు పట్టాలు ఇచ్చారని, ఆ భూములపై రైతులు బ్యాంకు రుణాలు తెచ్చుకోవడం జరిగిందని, కానీ ఇంతవరకు భూములు చూపించలేదని వారు తెలిపారు. దళితుల ఓట్ల కోసం పట్టాలిచ్చారు కానీ భూములు చూపించలేదని పేర్కొన్నారు. చౌట్కూర్ గ్రామానికి చెందిన మంగలి వెంకటేశ్వర్లు పూర్వం నుంచి వారసత్వంగా సాగు చేసుకుని అనుభవిస్తున్న 32/3లో ఎకరా 58 సెంట్ల భూమిని స్వాధీనం చేసుకొని దొంగ రిజిస్టర్లు పుట్టించుకున్న బైరి వెంకటేశ్వర్లుపై కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత రైతులు సుజ్ఞానం, తిరుపాలు, ఏసన్న, చౌట్కూరు రైతులు మంగలి వెంకటేశ్వర్లు, మంగళ్ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.


ఆర్‌డిఒ దాసుకు వినతి పత్రం ఇస్తున్న సిపిఎం జిల్లా నాయకులు నాగేశ్వర రావు, తదితరులు

ఉద్యోగులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కొత్తపల్లి

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యలను పరిష్కరించకపోతే చర్యలు తప్పవని నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అధికారులను హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కు స్థానికులు పలు సమస్యలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గడపగడపలో ప్రజలు తెలిపిన సమస్యలను అధికారులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వస్తున్న అధికారులు కాలా యాపన చేయడానికి వస్తున్నారని మండిపడ్డారు. అనంతరం కొత్తపల్లిలోని కస్తూరిబా గాంధీ బాలికల వసతి గృహాన్ని ఎమ్మెల్యే తనిఖీ చేశారు. ముందుగా భోజనాన్ని తానే స్వయంగా తిని రుచి చూసి, అన్నం సరిగ్గా లేదని మండిపడ్డారు. విద్యార్థులకు ఇస్తున్న భోజనాన్ని ప్రతిరోజు ఓ ఉపాధ్యాయురాలు పరిశీలించి రుచికరంగా ఉండే విధంగా వంట నిర్వాహకులతో చేయించాల్సిన బాధ్యత సంబంధిత ఉపాధ్యాయులదన్నారు. ఈ సందర్బం గా విద్యార్థులతో మాట్లాడి, వారి యోగక్షేమాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మేరీ, ఈవోఆర్‌డి శ్రీనివాసులు నాయుడు, డిప్యూటీ తహశీల్దార్ మనోహర్, ఏపీఎం పుల్లయ్య, పశువైద్యాధికారి భువనేశ్వరి, ఐసిడిఎస్ సూపర్వైజర్ కోమల, పంచాయతీరాజ్ రామ చంద్రయ్య, వ్యవసాయ అధికారి మహేష్, ఏపీవో శ్రీనివా సులు, విద్యుత్ ఏఈ వేణు గోపాల్ రాజు, ఎస్సీ ఎస్టీ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు దిలీప్ కుమార్, జగనన్న కాలనీల మండల కోఆర్డినేటర్ పరశురాముడు, సర్పంచులు విజయ్ కుమార్, మారెన్న, వైసీపీ నాయకులు రఫీ, శ్రీనాథ్ రెడ్డి, రమేష్, ఓబులేష్, ప్రసాద్, సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు. **రుద్రవరం :** అర్హులైన ప్రతి ఒక్కరికి జగనన్న సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు. రుద్రవరంలోని 2వ సచివాలయం పరిధిలోని కుమ్మరిపేట, శివాలయం వీధి, బొరుగుల పేటలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కుమ్మరిపేటలో తాగునీటి సరఫరా కోసం పైపులై నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు ఎమ్మెల్యేను కోరారు. ఆయన వెంటనే స్పందించి కొత్త పైప్‌లైన్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. పుట్టాలమ్మ క్షేత్రం చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీచైర్మన్ గంధం రాఘవరెడ్డి, ఎంపిపి బాలస్వామి, సర్పంచ్ బైరి విజయలక్ష్మి, తహశీల్దార్ వెంకట శివ, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, ఈవోపిఆర్‌డి భాగ్యలక్ష్మి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.


పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే ఆర్థర్

సంక్రాంతి పండుగకు 6,400 ప్రత్యేక బస్సులు

- ఆర్‌టిసి ఎండి తిరుమలరావు
- నందికొట్కూరు, ఆత్మకూరు బస్‌స్టాండ్‌ల తనిఖీ

ప్రజాశక్తి - నందికొట్కూరు/ఆత్మకూర్

సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లే వారికోసం 6,400 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నామని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. అయితే ఈ సారి ప్రత్యేక బస్సుల్లో సాధారణ చార్జీలే వసూలు చేస్తామని ప్రకటించారు. బుధవారం ఆత్మకూరు, నందికొట్కూరు ఆర్టీసీ డిపోలను ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. డిపోలలో నెలకొన్న సమస్యలను ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. డిపోలలో ప్రయాణికులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రత్యేక బస్సులు జనవరి 6వ తేదీ నుంచి 18 వరకు నడుస్తాయని తెలిపారు. సంస్థలో 62 స్టార్ లైనర్ నాన్ ఏసీ స్లీపర్ బస్సులను ప్రవేశపెట్టామని అన్నారు. మార్చి 2023 నాటికి కార్గో ద్వారా రూ. 165 కోట్లు ఆదాయం తేవడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అన్ని బస్సుల్లో ఈ నెలాఖరుకు యుటీఎస్ టిమ్ మిషన్లు అందుబాటులోకి తెస్తామన్నారు. ఆర్టీసీలో ఇప్పటి వరకు 191 మందికి కారుణ్య నియామకాలు ఇచ్చామని, మిగిలిన వారికి కూడా నియామక ఉత్తర్వులు ఇస్తామన్నారు. ఆర్టీసీని ప్రైవేటీకరించే ఆలోచనే లేదని స్పష్టం చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగించడం లేదన్నారు. దూరప్రాంత ప్రయాణికులు రానుపోను టిక్కెట్లు ముందుగా రిజర్వేషన్ చేసుకుంటే ఏసీ, నాన్ ఏసీ సర్వీసుల్లో 10శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ వెంకట రామం, డిపో మేనేజర్ నాగేశ్వరరావు, అసిస్టెంట్ మేనేజర్ సరోజిని, సూపర్ వైజర్ మంగమ్మ, మజ్దూరు యూనియన్ సెక్రటరీ వై.డి. ఆర్ స్వామి, పబ్లిక్ సీట్ సెక్రటరీ విజేయుడు, వైఎస్ ఆర్ యూనియన్ సెక్రటరీ మద్దిలేటి, ఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ గౌడు, నందికొట్కూరు అర్బన్ ఎస్సై ఎన్వీ రమణ, ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.


నందికొట్కూరు బస్‌స్టాండ్‌ను పరిశీలిస్తున్న ఆర్‌టిసి ఎండి తిరుమల రావు, తదితరులు



రోడ్డు పనులు నిలిపివేత

ప్రజాశక్తి - డోన్

ప్రజల అవసరాల నిమిత్తము కొరకు బిటి రోడ్డు పనులను నిలిపివేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బీటీ రోడ్డు మరో 20 రోజుల్లో పూర్తి అవుతుందని తెలిపారు. పాత బస్టాండ్ బుగ్గన శేషారెడ్డి బస్టాండ్ నుండి రైల్వే స్టేషన్ వెళ్లే రోడ్డు రూ.రెండు కోట్ల 80 లక్షలతో బిటి రోడ్డు పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఇందుకుగాను రోడ్ కంప్లీట్‌గా క్లోజ్ చేయడం జరిగింద న్నారు. కావున పట్టణ ప్రజల సహకరించాలని కోరారు.

ప్రతి ఒక్కరికీ ఆధార్ నమోదు చేయాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

ఉపాధి హామీ పనులకు వెళ్లే జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరి ఆధార్ కార్డును నమోదు చేయాలని ఎంపీడీవో వాసుదేవ గుప్త పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జాబ్ కార్డుతో పాటు వారి ఆధార్ కార్డును కూడా నమోదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి -ప్యాపిలి

మండల కేంద్రంలో హైవే రోడ్డుపై పెద్దమ్మ డాబా దగ్గర జరిగిన ప్రమాదంలో గిరిధర్ (47) అక్కడికక్కడే మృతి చెందాడు. గిరిధర్ బేతంచర్ల మండలం రంగాపురం గ్రామానికి చెందిన గిరిధర్ ద్విచక్రవాహనంలో రంగాపురం నుంచి వెంకటనారాయణ పల్లె వరకు వెళ్ళాడు. దేవర ముగించుకుని తిరిగే అనంతరం బయలుదేరి మార్గమధ్యలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడడంతో మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్ల ఉన్నారు. భార్య సుగుణావతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.


మృతి చెందిన గిరిధర్

రూ.15.20 కోట్లతో మున్సిపాలిటీ అంచనా బడ్జెట్

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు మున్సిపాలిటి 2023 -24 అంచనా బడ్జెట్ రూ.15 కోట్ల 20 లక్షలతో కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. బుధవారం ఆత్మకూరు మున్సిపాలిటీ సమావేశము మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఆసియా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో 17 అంశాలకు సంబంధించిన అజెండాలను సభ్యులు చర్చించారు. సమావేశంలో కమిషనర్ శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ రాజగోపాల్, కౌన్సిలర్లు విజయ్ చౌదరి, సుల్తాన్, రంగస్వామి, ప్రకాశరావు, మారుబోతుల విజయ్, హరి ప్రసాద్, పాణ్యం పార్వతమ్మ, బోయ లక్ష్మమ్మ, బోయ పార్వతమ్మ, సుగుణమ్మ, కౌన్సిలర్లు పాల్గొన్నారు .


సమావేశాన్ని నిర్వహిస్తున్న చైర్మన్ డాక్టర్ మారూఫ్ ఆసియా


రాష్ట్ర సర్పంచుల సహాయ కార్యదర్శిగా పత్రం అందుకుంటున్న రామచంద్రుడు

సర్పంచుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రామచంద్రుడు

- హర్షం వ్యక్తం చేసిన మండల సర్పంచిలు

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

ఎపి సర్పంచుల సంఘం సహాయ కార్యదర్శిగా సంత జూటూరు గ్రామ సర్పంచ్ ఎలగల రామచంద్రుడు ఎన్నిక పట్ల మండలంలోని సర్పంచులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర సర్పంచుల సమావేశం విజయవాడలోని పంచాయతీరాజ్ ఛాంబర్ బాలన్స్తో భవన్లో మంగళవారం నిర్వహించారు. వెలగల రామచంద్రుడు మాట్లాడుతూ సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం హక్కుల కోసం ప్రభుత్వంపై పోరాటం చేస్తానని తెలిపారు. సర్పంచుల సహకారాలతో గ్రామపంచాయతీలను బలోపేతం చేస్తామని ఆయన తెలిపారు.



గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచు శేషన్న

పాలనలో ప్రజలను భాగస్వాములను చేయండి

: సర్పంచి పెరుమాళ్ళ శేషన్న

ప్రజాశక్తి - పగిడ్యాల

గ్రామ పాలనలో ప్రజలను బాగస్వాములను చేయాలన సర్పంచి పెరుమాళ్ళ శేషన్న, కార్యదర్శి ఉపేంద్రరెడ్డి అన్నారు. సుస్థిరా అభివృద్ధిలో భాగంగా బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామ అభివృద్ధికి ప్రణళికలు సిద్ధం చేసి వాటి లక్ష్య సాధనకు పాటుపడలన్నారు. ప్రణాళికబద్ధంగా ప్రజలను కూడా భాగస్వాములైనప్పుడే గ్రామలు అభివృద్ధి చెందుతాయన్నారు. ప్రజలు బాగస్వాములను చేసినప్పుడు ప్రణళిక లక్ష్యాలను సాధించడం సులభతరమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఆశ, అంగన్‌వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రామగోపాల్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం

ప్రజాశక్తి - కొత్తపల్లి

టిడిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని గెలిపించాలని టిడిపి నందికొట్కూర్ నియోజకవర్గం అధికార ప్రతినిధి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, టిడిపి మండల కన్వీనర్ జడ్డు వెంకటరెడ్డి, క్లస్టర్ కోఆర్డినేటర్ లింగ స్వామి గౌడ్ ప్రచారం నిర్వహించారు. మండలంలోని పలు పాఠశాలలో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి, ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగులను మోసం చేస్తున్న ప్రభుత్వంపై పోరాటం చేసేందుకు భూమి రెడ్డి రామ గోపాల్ రెడ్డిని గెలిపించాలని పేర్కొన్నారు. టిడిపి నాయకులు మధుసూదన్ రెడ్డి, మల్లారెడ్డి, తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి మల్లికార్జున, తిరుమలయ్య, నాయకులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

మైనారిటీలపై దాడులు పెరిగాయి : ఆవాజ్

ప్రజాశక్తి - పాములపాడు

దేశంలో బిజెపి ప్రభుత్వం వచ్చాక మైనార్టీలపై దాడులు పెరిగాయని ఆవాజ్ కమిటీ రాష్ట్ర నాయకులు ఎస్ రఫీ అన్నారు. బుధవారం పాములపాడులో ఆవాజ్ కమిటీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ఎన్ఆర్‌సి, సిఏఏ చట్టాలు తీసుకొచ్చి ముస్లింలపై నిర్బంధాలు మోపుతుందన్నారు. మైనార్టీలు చదువుకునేందుకు అనేక షరతులు పెట్టడం సరికాదన్నారు. అనంతరం ఆవాజ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్ సోడా బాషా, ఎస్ఎండి బాష, ఉపాధ్యక్షులుగా షర్పుద్దీన్ అలీ, సహాయ కార్యదర్శిగా ఉష ఉషన్, ట్రెజరీగా కరీం బాష, 11 మంది సభ్యులతో కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు రామేశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సామన్న, మండల రైతు సంఘం కార్యదర్శి వెంకటేశ్వరరావు, నాయకులు మధు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆవాజ్ నాయకులు

ఎస్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - చాగలమర్రి

పట్టణంలోని ఎమ్మార్సీ భవనంలో ఎస్టీయూ మండల అధ్యక్షులు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో 2023 సంవత్సర క్యాలెండర్, డైరీలను బుధవారం ఆవిష్కరించారు. ఎంఇఒ అనురాధ, ప్రధానోపాధ్యా యులు కోటయ్య ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో సాంకేతిక కమిటి రాష్ట్ర కన్వీనర్ నాగేంద్ర కుమార్, ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ శివశంకర్, ప్రసాదు, జయరాజు, జిల్లా కార్యదర్శి అబ్దుల్ ఖాధర్, జిల్లా కోకన్వీనర్ ఉస్మాన్, నాయకులు సుబ్బారావు, శేషాద్రి, నరసింహులు, నారాయణరెడ్డి, సురేషప్ప,మునయ్య తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎస్‌టియు నాయకులు

వైసిపికి గుణపాఠం చెప్పండి : టిడిపి

ప్రజాశక్తి - బేతంచర్ల

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న వైసిపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని బేతంచెర్ల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఉన్నము ఎల్ల నాగయ్య, పట్టణ కార్యదర్శి శిక్షావలి చౌదరి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని 18వ వార్డులో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ఉన్నం చంద్రశేఖర్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో బేతంచెర్ల పట్టణం టిడిపి సమన్వయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్, ఉన్నాం సుధాకర్, టీడీపీ కౌన్సిలర్ రామాంజి, రామ్మూర్తి, రాంగోపాల్, నంద్యాల మధు, మేకల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

అభివృద్ధిని అర్థం చేసుకోలేని ప్రతిపక్షం ఉండడం మన కర్మ

- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి
- విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి - బేతంచెర్ల

రాష్ట్రంలో పార్టీలకతీతంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాలలో అద్భుతంగా అభివృద్ధి చేస్తుంటే చూసి విని అర్థం చేసుకోలేని తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంగా ఉండడం మన కర్మ అని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా బుధవారం బేతంచెర్లలోని శేషారెడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులకు మంత్రి ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల కంటే ఎక్కువగా పరిపూర్ణ రిజల్ట్ రావాలంటే విద్యార్థులకు ట్యాబు ద్వారా కూడా విద్యను అలవాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు 4,60,000 మందికి, 60 వేల మంది ఉపాధ్యాయులకు దాదాపు 5,20,000 ట్యాబులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు 700 కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని చెప్పారు. అనంతరం బేతంచెర్లలోని బయట పేట సమీపంలో అయ్యల చెరువు నుండి హెచ్.కొట్టాల వరకు 2.3 కోట్లతో హైవే రింగ్ రోడ్డు నిర్మాణనికి, డోన్ రోడ్డు హెచ్ కొట్టాల గ్రామ సమీపంలో రూ. 2 కోట్లతో వాల్మీకి భవనం నిర్మాణానికి మంత్రి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డి, బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, మద్దిలేటి స్వామి చైర్మన్ బిఎస్ రామచంద్రుడు, ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు ముర్తుజావలి, వాల్మీకి ఫెడరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మురళీకృష్ణ, ఎంఇఒ సోమశేఖర్, డోన్ ఎంఈఓ ప్రభాకర్, ఆర్అండ్‌బి ఎస్ఈ శ్రీధర్, గూని నాగరాజు, హెచ్ కొటాల సర్పంచ్ వెంకటలక్ష్మి, వైసిపి సీనియర్ నాయకులు చంద్రారెడ్డి బాబుల్ రెడ్డి, 17వ వార్డు కౌన్సిలర్ ఇబ్రహీం, వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు, రంగాపురం సర్పంచ్ గుమ్మగల రాజు, ఎద్దులన్న, కృష్ణమూర్తి, వెంకట రాముడు, కిరణ్, మధుమోహన్ తదితరులు పాల్గొన్నారు. **నంద్యాల కలెక్టరేట్ :** విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం పెంచాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో నంద్యాల మున్సిపాలిటీ, మండలంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు 2022 మందికి ట్యాబ్‌లను ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ భాషాలు అందజేశారు. కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, జడ్పిటిసి గోకుల్ కృష్ణారెడ్డి, రాష్ట్ర దృశ్య కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, డిఇఒ అనురాధ, ఎంపిపి శెట్టి ప్రభాకర్, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, ఎంఇఒ బ్రహ్మం నాయక్, ఎమ్మార్వో శ్రీనివాసులు, వైసిపి కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్చార్జిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **గోస్పాడు :** గోస్పాడు ఎపి మోడల్ స్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులకు 54 ట్యాబ్‌లను నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ భాషా, రాష్ట్ర మార్కెట్ఫెడ్ చైర్మన్ డిపి నాగిరెడ్డిలు పంపిణీ చేశారు. రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పివి మధుసూదన్ రెడ్డి, ఎంపిడిఒ సుగుశ్రీ, ఎంపిపి ఆర్థర్ సైమన్, వైస్ ఎంపిపి జనార్దన్ రెడ్డి, వైసిపి నాయకులు ప్రహ్లాద రెడ్డి, ఎంఇఒ అబ్దుల్ కరీం, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **పాణ్యం :** మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు, వారికి బోధించే ఉపాధ్యాయులకు మొత్తం 740 ట్యాబ్‌లను ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పంపిణీ చేశారు. జెడ్పిటిసి సరళమ్మ, ఎంపిపి హుస్సేన్ బీ, సర్పంచి పల్లవి, మద్దూరు సర్పంచి ప్రదీప్ కుమార్ రెడ్డి, వైసిపి నాయకులు సూర్యనారాయణ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, చందమామ బాబు, పాలం చంద్ర శేఖర్ రెడ్డి, తమ్మరాజు పల్లె శేషు, కొనిదేడు కృష్ణారెడ్డి, తహశీల్దార్ మల్లికార్జున రెడ్డి, ఎంపిడిఒ దస్తగిరి, ఎస్ఐ సుధాకర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, ఎంఇఒ కోటయ్య, ఎంఆర్‌సిలు శ్రీహరి, రాజశేఖర్, హెచ్ఎంలు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్ల జెడ్పి ఉన్నత పాఠశాలల్లో ఇన్చార్జి హెచ్ఎం వైవిఎస్ నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 8వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యేను, జిల్లా పరిషత్ చైర్మన్‌ను ఎంఇఒ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పేరం సత్యనారాయణరెడ్డి, మండల కన్వీనర్ అంబటి గురువు రెడ్డి, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు బి మహేశ్వర్ రెడ్డి, ఎంఇఒ జిలాని బాష, తహశీల్దార్ ధోని ఆల్ ఫ్రెడ్, స్కూల్ కమిటీ చైర్మన్ గువ్వల వెంకటేశ్వర్ రెడ్డి, వైసిపి నాయకులు బివి జగన్, ఎర్రగుడి సర్పంచ్ కంబగిరి స్వామి, యాపర్ల వెంకటేశ్వర రెడ్డి, నందిపాడు గురువిరెడ్డి, కలవటాల తిమ్మారెడ్డి, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డిజిటల్ ట్యాబ్‌లను శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి విద్యార్థులకు అందజేశారు. ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు సైతం డిజిటల్ విద్యను అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఆసియా, ఎంపీపీ నల్లకాల తిరుపాలమ్మ.వైస్ చైర్మన్లు రాజగోపాల్, కౌన్సిలర్లు విజయ్ చౌదరి, రంగస్వామి, మారుబోతుల విజయ్, పాణ్యం పార్వతి, గౌస్, లాజం, నాయకులు పువ్వాడ భాస్కర్, ఎంఇఒ జానకిరామ్ పాల్గొన్నారు. **పాములపాడు :** స్థానిక మోడల్ స్కూల్ నందు ఎమ్మెల్యే ఆర్థర్ విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రత్న రాధిక, ఎంపీడీవో సుమిత్రమ్మ, ఎంఈఓలు బాలాజీ నాయక్, సుభాన్, శ్రీరాములు, ఫైజుని సా బేగం మోహన్ రావు, మౌలాలి సర్పంచ్ మేకల భాగ్యమ్మ, ఎంపీటీసీ రమాదేవి, మండల వైసీపీ నాయకులు రామలింగేశ్వర్ రెడ్డి, పాఠశాల పేరెంట్ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

వెలుగోడు : మండలంలో 8వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ట్యాబులు పంపిణీ చేశారు. పట్టణంలోని సీపీ నగర్‌లో ఎంపీపీఎస్ ఉర్దూ పాఠశాలలో ఎల్ఎస్ఎల్ ప్రధాన ప్రధాన ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న నూర్ మొహిద్దిన్‌కు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు వచ్చిన సందర్భముగా ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, తిరుపం రెడ్డి, అంబాల ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ లాలం రమే ష్ , సర్పంచ్ వేల్పుల జైపాల్, రామ్మోహన్ రెడ్డి , ఎంఈఓ బ్రహ్మం నాయక్, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ సులేమాన్ ,వైస్ ఎంపీపీ నసిరుద్దీన్, శంకర్ నాయక్, షంషీర్ అలీ, జబీబుల్లా, మహమ్మద్ ఖాన్, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. **పాణ్యం :** మండలంలోని 8వ తరగతి చదువుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ట్యాబ్‌ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్‌కు దీటుగా రాష్ట్ర ప్రభుత్వం తయారు చేస్తోందన్నారు. అనంతరం చెంచు కాలనీలో కొంత మందికి ఇళ్ళ పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సరలమ్మ,ఎంపిపి హుస్సేన్ బీ,సర్పంచ్ పల్లవి,మద్దూరు సర్పంచ్ ప్రదీప్ కుమార్ రెడ్డి, నాయకులు సూర్య నారాయణ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, చందమామ బాబు, పాలం చంద్ర శేఖర్ రెడ్డి,తమ్మరాజు పల్లె శేషు,కొనిదేడు కృష్ణారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.


విద్యార్థులకు ట్యాబులు అందజేస్తున్న మంత్రి బుగ్గన



విద్యార్థులకు ట్యాబులు అందిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

కోలుకోలేక యువకుడు మృతి

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని మద్దూరు గ్రామానికి చెందిన శ్రీరాములు (25) నంద్యాల శాంతిరామ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు ఏఎస్సై జయంతి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మద్దూరు గ్రామానికి చెందిన శ్రీరాములు చాగలమర్రి టోల్ ప్లాజా లో ఉద్యోగం చేస్తుండేవాడు. అదే గ్రామానికి చెందిన తన స్నేహితుడు గంగాధర్ గతేడాది మహబూబ్ నగర్ జిల్లాలో ఉద్యోగం కోసం వెళ్లి అక్కడ పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకున్నారని, అప్పటి నుండి మనస్తాపానికి గురయ్యేవాడన్నారు. ఈ క్రమంలోనే ఈనెల 16న పెద్దబోధనం కాశినాయన ఆశ్రమం సమీపంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని తెలిపారు. కుటుంబీకులు చికిత్సల నిమిత్తం నంద్యాల శాంతిరామ్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ కోలుకోలేక బుధవారం మృతి చెందాడని వివరించారు. తండ్రి ఈశ్వరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

సమయం వృధా చేయకుండా చదువుకోవాలి

ప్రజాశక్తి - పగిడ్యాల

సమయాన్ని వృధా చేయకుండా చదువుకోవాలని కర్నూలు జిల్లా ఇన్‌చార్జి డిప్యూటి డిఇఒ హన్మంతరావు 10వ తరగతి విద్యార్థులకు సూచించారు. బుధవారం పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈసందర్బంగా డిప్యూటి డిఇఒ మాట్లాడారు. 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలన్నారు. అనంతరం డిప్యూటి డిఇఒను పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు.

పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం : షణ్ముఖ

ప్రజాశక్తి - జూపాడుబంగ్లా

పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చు అని జిల్లా వాష్ కో-ఆర్డినేటర్ షణ్ముఖ తెలిపారు. బుధవారం స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో "నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత" అంశాల గూర్చి ఏపీఎంఏఎస్, వాటర్.ఆర్గ్ ఆధ్వర్యం లో ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షణ్ముఖ మాట్లాడుతూ.. మానవ అభివృద్ధి సూచిక మెరుగుదల నిమిత్తం గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కార్యక్రమంలో ఏపీఎం అంబమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పన పథకంపై అవగాహన

ప్రజాశక్తి - ఆత్మకూర్

ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం ద్వారా ప్రతి మహిళ చిన్న చిన్న స్వయం ఉపాధికి సంబంధించిన ప్రాజెక్టును ఏర్పాటు చేసుకోవచ్చునని నోడల్ ఆఫీసర్ కోటిరెడ్డి అన్నారు. బుధవారం నాడు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పొదుపు మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పథకాలు పొందే విధానం బ్యాంకు రుణ సహాయం సబ్సిడీ తదితర అంశాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జేడీఎం రవీంద్రనాథ్ రెడ్డి, సత్యనారాయణ బ్యాంకు మేనేజర్లు రవికుమార్, వెంకటేష్, వెలుగు ఏపీఎం ఉమామహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.